



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి: 3 సంచిక: 292, పేజీలు - 08

శనివారం, ఫిబ్రవరి 3, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## బీఆర్ఎస్ ముఖ్య నేతల చుట్టూ ఉచ్చు.?

### - మేడిగడ్డ, సోమేష్ విచారణల్లో ఏం తేలబోతోంది.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. పదవి చేపట్టినప్పటి న్నుంచి సంయమనంతో వ్యవహరిస్తున్నట్లుగా సీఎం రేవంత్ రెడ్డి కనిపిస్తున్నారు. గతంలో ఆయనకు ఎదురైన అనుభవాలతో పదవి దక్కగానే ఆవేశ పడతారని బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడతారని అనుకున్నారు. కానీ రేవంత్ రెడ్డి పాలనపై మాత్రమే దృష్టి పెట్టారు. కానీ అనివార్యంగా కొన్ని విచారణలు చేపట్టాల్సి వచ్చింది. మేడిగడ్డ కుంగిపోవడంతో దానిపై విచారణను విజిలెన్స్ కు అప్పగించారు. ప్రాథమిక నివేదిక సిద్ధం అయిందని అందులో చాలా సంచలన విషయాలున్నాయని మీడియాకు లీక్ అయింది. ఆ తర్వాత హెచ్ఎండీఏలో చాలా కాలం చక్రం తిప్పిన శివబాలకృష్ణపై ఏసీబీ దాడుల్లో సంచలనాలు బయటపడ్డారు. అదే సమయంలో కేసీఆర్ కు అత్యంత సన్నిహితునిగా ముద్ర పడిన సోమేష్ కుమార్ పెద్ద ఎత్తున భూములు కొనుగోలు చేసినట్లుగా బయటకు వచ్చింది. వీటిపై ప్రభుత్వం దూకుడుగా వ్యవహిరంచడం లేదు. నింపాదిగానే వ్యవహరిస్తోంది.

**వ్యూహాత్మకంగానే అన్ని విచారణలు తెరపైకి తెస్తున్నారా.?**

రాజకీయాల్లో కక్ష సాధింపులు అనేవి ఎప్పుడూ ఎదుర్కొనే వారికే మేలు చేస్తాయి. ఇదే చరిత్ర చెబుతోంది. జైలుకు వెళ్లిన నేతలు ముఖ్యమంత్రులు అయ్యారు. రేవంత్ రెడ్డి తెలంగాణలో కేసీఆర్ కు ప్రత్యామ్నాయంగా నిలబడ్డారంటే ఆయనను కేసీఆర్ అంతగా టార్గెట్ చేయబట్టే. తాను కేసీఆర్ ను ప్రత్యర్థిగా ఎంచుకోలేదని తననే కేసీఆర్ ప్రత్యర్థిగా ఎంచుకున్నారని రేవంత్ రెడ్డి చెబుతూంటారు. రేవంత్ ను ఏదో చేయాలని టార్గెట్ చేయడంతో అదే ఆయనకు మేలు చేసింది. ఈ సూక్ష్మసిద్ధాంతం బాగాతెలుసు కాబట్టే రేవంత్ రెడ్డి పదవి చేపట్టగానే ఆవేశపడలేదు. అలా అని వదిలేయలేదని తాజా పరిణామాలను బట్టి అర్థమవుతుందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. తెలంగాణలో సంచలనం సృష్టిస్తున్న ప్రతి కేసూ బీఆర్ఎస్ దగ్గరకు వెళ్తుందన్న వాదన వినిపిస్తోంది.

**హైదరాబాద్ చుట్టుపక్కన బీఆర్ఎస్ నేతల భూదందాలపై ఎన్నో ఆరోపణలు**

భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్న పదేళ్లలో హైదరాబాద్ చుట్టుపక్కల జరిగిన భూ దందాలపై లెక్కలేన్ని ఆరోపణలు ఉన్నాయి. స్వయంగా రేవంత్ రెడ్డి ఎన్నో ఆరోపణలు చేశారు. కోర్టుల్లో కేసులు వేశారు. ఇప్పుడు

6లో

## అనిశ్చితికి తెర

### కొత్త సీఎంగా చంపై సోరెన్ ప్రమాణం



**రాంచీ (ప్రశ్న న్యూస్)** కొద్ది రోజులుగా జార?ండ్‌లో కొనసాగుతున్న రాజకీయ అనిశ్చితికి తెర పడినట్టే కనిపిస్తోంది. కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ముఖ్యమంత్రిగా చంపై సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. రాజధాని రాంచీలోని రాజ్‌భవన్‌లో కొద్దిసేపటి కిందటే ఆయన ప్రమాణం చేశారు. గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. అధికారంలో ఉన్న జార?ండ్ ముక్తి మోర్చా ఉపాధ్యక్షుడిగా పని చేస్తోన్నారాయన. మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్

6లో

## కేజ్రీవాల్ ఇంటికి పోలీసులు

### - ఐదోసారి ఈడీ సమన్లు పట్టించుకోని ఢిల్లీ సీఎం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఆమ్ ఆద్మీ పార్టీ నేషనల్ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఇంటికి పోలీసులు చేరుకోవడం ప్రస్తుతం దేశ రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బీజేపీ అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోందని ఇటీవల అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. తమ ప్రభుత్వాన్ని కూలగొట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై బీజేపీ నమోదు చేసిన కేసులో నోటీసులు

6లో

## ప్రభుత్వాన్ని పడగొడతానంటే పండబెట్టి తొక్కుతాం

### - బీఆర్ఎస్‌కు రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్



**ఆదిలాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వాన్ని పడగొడతామన్న వారిపై రేవంత్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పండబెట్టి తొక్కుతామని ఇంద్రవెల్లి తెలంగాణ పునర్నిర్మాణ సభలో హెచ్చరించారు. ఆరు నెలలే ప్రభుత్వం ఉంటుందంటున్న బీఆర్ఎస్ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మూడు నెలలకో, ఆరు నెలలకో కేసీఆర్ సీఎం అవుతారని ఎవడైనా అంటే పళ్లు రాలగోడతామని హెచ్చరించారు. ఆ ఇంటి మీద పిట్టే ఈ ఇంటి మీద వాలితే కాల్చి పడేస్తామని బీఆర్ఎస్ జంపింగ్ జిలానీలను ఉద్దేశించి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

6లో

## సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

### - ఇక పోరాటమే అంటూ హెచ్చరిక



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ బహిరంగ లేఖ రాశారు. ప్రజాపాలన తెస్తామని అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన మీ ప్రభుత్వం ప్రజావ్యతిరేకిగా మారిపోయిందన్నారు. ఆటోడ్రైవర్ల ఆత్మహత్యలకు వెంటనే అడ్డుకట్ట వేయాలని, ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలకు

6లో

## ఏపీలో మారుతున్న లెక్కలు

### - గెలుపెవరిది.?



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో ఎన్నికల రాజకీయం హెూరా హెూరీగా మారుతోంది. అధికారం నిలబెట్టుకోవాలనేది సీఎం జగన్ లక్ష్యం. జగన్ ఓటమే లక్ష్యంగా టీడీపీ, జనసేన పొత్తుతో ఎన్నికల బరిలోకి దిగుతున్నాయి. షర్మిలకు పార్టీ పగ్గాలు అప్పగించిన కాంగ్రెస్ ఏపీలో ఆశలు పెంచుకుంటోంది. బీజేపీ 2014 తరహాలో పొత్తుకు సిద్ధమేనా , కాదా అనేది స్పష్టత లేదు.

ఈ సమయంలోనే సీమ జిల్లాల్లో సీఎం జగన్ పట్టు బిగించే ప్రయత్నం చేస్తున్నారు. అక్కడే చంద్రబాబు, పవన్ కొత్త లెక్కలతో ముందుకు వెళ్తున్నారు.

**కొత్త సమీకరణాలు**

2019 ఎన్నికల్లో రాయలసీమ లో టీడీపీ కేవలం మూడు స్థానాలకే పరిమితమైంది. కడప, కర్నూలు జిల్లాలను వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. అనంతపురం జిల్లాలో రెండు, చిత్తూరు జిల్లాలో ఒక స్థానం మాత్రమే టీడీపీ గెలిచింది. తిరిగి ఈ ఎన్నికల్లో పట్టు కొనసాగించేందుకు వైసీపీ ప్రయత్నిస్తోంది. టీడీపీ పూర్వ వైభవం కోసం వ్యూహాలు అమలు చేస్తోంది. అందులో భాగంగా అనంతపురం జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలను బీసీలకే కేటాయిస్తూ

6లో

## రాజకీయాల్లోకి మాస్టర్ ఎంట్రీ

### - పార్టీ పేరును ప్రకటించిన దళపతి విజయ్



**చెన్నై (ప్రశ్న న్యూస్)** ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న తరుణం రానే వచ్చింది. ఎన్నో ఊహాగానాలు, వార్తలకు తెర దించుతూ కొత్త పార్టీని పెడుతున్నట్లు తమిళ హీరో విజయ్ దళపతి తెలిపారు. తమిళగ వేట్రి కజగమ్ – టీవీపీ పేరుతో పార్టీని స్థాపిస్తున్నట్లు విజయ్ వెల్లడించారు. ఈ విషయాన్ని హీరో విజయ్ స్వయంగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఈ క్రమంలోనే తమిళగ వేట్రి కజగమ్ పార్టీ నేతలు, విజయ్‌ని పార్టీ అధినేతగా ఎన్నుకున్నారు. తమిళగ

6లో

## ఏపీలో పరిపాలిస్తోంది బీజేపీనే

### - ఢిల్లీలో విభజన హామీల కోసం షర్మిల దీక్ష



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా, విభజన హామీల అమలు కోరుతూ ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఢిల్లీలో దీక్ష చేశారు. ఏపీ భవన్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట రాష్ట్ర కాంగ్రెస్ నేతలతో కలిసి దీక్ష చేశారు. ఏపీకి పదేళ్ల పాటు ప్రత్యేక హెూదా ఇస్తామన్నారని కానీ ఇప్పటి వరకూ ఇవ్వలేదన్నారు. ఏపీకి జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా ఏపీ కాంగ్రెస్ ఢిల్లీలో మహాధర్నా చేపట్టిందని షర్మిల తెలిపారు. పోలవరం జాతీయ ప్రాజెక్ట్. దీంతో పాటు ఇంకా అనేక హామీలు ఉన్నాయి. ఇండస్ట్రియల్ కారిడార్లు, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ సహా ఇంకా ఎన్నో హామీలు విభజన చట్టంలో ఉన్నాయి కానీ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. ఎన్నికల ప్రచారం సమయంలో మోదీ ఏపీలో పర్యటిస్తూ ఎన్నో హామీలు ఇచ్చారని షర్మిల గుర్తు చేశారు. అవన్నీ ఏమయ్యాయి? చట్ట సభలో ఇచ్చిన హామీ ప్రత్యేక హెూదా? అది ఏమైంది? పదేళ్లు హైదరాబాద్ కామన్ క్యాపిటల్ గా ఉంచుతూ కొత్త రాజధాని నిర్మిస్తాం అన్నారు పదేళ్లు గడిచాయి. హైదరాబాద్ కామన్ క్యాపిటల్ లేకపోయింది. సొంత రాజధాని నగరం

6లో

## గ్రూప్-1 నోటిఫికేషన్ ఎక్కడ.?

### - కాంగ్రెస్ సర్కారుపై కిషన్ రెడ్డి ఫైర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి. బీజేపీ రాష్ట్ర పదాధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ యాత్రలు, కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారుల సమ్మేళనం, మహిళా స్వయం సహాయక సంఘాల సమ్మేళనాలు, యువ సమ్మేళనాలు, అయోధ్య దర్శన్, వికసిత భారత్ సంకల్ప అంబాసిడర్ కార్యక్రమాలపై చర్చించారు. గ్రామస్థాయిలో నిత్యం కొత్తగా చేరికలు ప్రోత్సహించాలని తెలిపారు. వేగంగా రాజకీయ సమీకరణలు మారనున్నాయని కిషన్ రెడ్డి అన్నారు. చేరికలు అంటే ఇతర పార్టీల నుంచి వచ్చే వాళ్లే కాదని.. సామాజిక సేవా కార్యక్రమాలు చేసే వాళ్లను పార్టీలో చేర్చుకోవాలని తెలిపారు. మండలం, అసెంబ్లీ, పార్లమెంట్ స్థాయిలో కార్యాలయాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాజకీయలతో సంబంధం లేకుండా అనేక రంగాలకు చెందిన ప్రముఖులను పార్టీలో చేర్చుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్‌లో కొత్త రక్తాన్ని చేర్పించాలని, ఫిబ్రవరి నెల మొత్తం చేరికలపై దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. ప్రజలను మోసం చేయడంలో ఘనమైన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ మరోసారి తెలంగాణ యువతను మోసం చేసిందని కిషన్ రెడ్డి

6లో

## ట్రాఫిక్ చక్రబంధంలో హైదరాబాద్ విశ్వనగరం

8లో

## కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్‌లో అవినీతి తిమింగళాలు

8లో

## పోలీసులే స్మగ్లర్లైతే

- డబ్బు ఆశతో దారి తప్పిన ఇద్దరు పోలీసులు
- అక్రమ మార్గంలో సంపాదించే ప్లాన్
- గంజాయి రవాణాచేస్తూ హైదరాబాద్ పోలీసులకు చిక్కిన ఏపీ పోలీసులు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో డ్రగ్స్, గంజాయి రవాణాను అడ్డుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోంది. సీఎం రేవంత్ రెడ్డి సైతం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. డ్రగ్స్ రవాణాపై ఉక్కుపాదం మోపాలంటూ పోలీసులను ఆదేశిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు సైతం సోదాలు, తనిఖీలు నిర్వహిస్తూ డ్రగ్స్, గంజాయి రవాణాను అడ్డుకుంటున్నారు. అయితే తాజాగా గంజాయిని తరలిస్తూ ఏపీ పోలీసులు పట్టుబడటం కలకలం రేపుతోంది.

6లో

## హైదరాబాద్‌లో రిసార్ట్ పాలిటిక్స్

### - ఝార్ఖండ్ ప్రభుత్వాన్ని కాపాడే ప్రయత్నాల్లో రేవంత్



**హైదరాబాద్ / రాంచీ (ప్రశ్న న్యూస్)** కొద్ది రోజులుగా జార?ండ్‌లో కొనసాగుతున్న రాజకీయ అనిశ్చితికి తెర పడినట్టే కనిపిస్తోంది. కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ముఖ్యమంత్రిగా చంపై సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. రాజధాని రాంచీలోని రాజ్‌భవన్‌లో కొద్దిసేపటి

6లో

# మంథని నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం

**- జిల్లా పరిషత్ చైర్మను పుట్ట మధు**




**మంథని( ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గ స్థాయి భారత రాష్ట్ర సమితి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ స్పీకర్ మధుసూదన చారి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా అధ్యక్షుడు కోరు కంటి చందర్. మాజీ స్పీకర్ మధుసూదన చారి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం, తెలంగాణకు ద్రోహం చేసిందే కాంగ్రెస్ పార్టీ, ఇచ్చిన హామీలను నిలబెట్టుకొలేక పోగా, తెలంగాణ లో కరెంట్ కోతలు మొదలయ్యాయి, తెలంగాణ పై కాంగ్రెస్ పార్టీదీ కక్షపూరిత ధోరణి రాష్ట్ర ఆర్ధిక వృద్ధి రేటు 20 శాతం పెంచుతామని అంటున్నారు, దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎక్కడా సాధ్యం కాదు ఇలాంటి సాధ్యం కానీ హామీలు ఇవ్వడంలో కాంగ్రెస్ దిట్ట, పార్లమెంట్ ఎన్నికలను వేదికగా. మలచుకోవాలి పార్లమెంట్ అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ జెండా ఎగరాలి
ప్రతి కార్యకర్త కు పార్టీ అండగా ఉంటుందని మధుసూధన చారి కార్యకర్తలు మనోధైర్యాన్నిఇచ్చారు కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.మంథని లో కాంగ్రెస్ పార్టీ కోట్లు ఖర్చు చేసినా 72 వేల ఓట్లు బీ ఆర్ ఎస్ పార్టీ పుట్ట మధుకు వచ్చాయంటే మామూలు విషయం కాదు.చావు నోట్లో తలపెట్టి తెలంగాణను సాధించిన మహా నాయకుడు కేసీఆర్ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క వర్గాన్ని విస్మరించలేదు బీఆర్ఎస్ వచ్చాక గ్రామాలు ఎంత అభివృద్ధి చెందాయో ప్రజలకు తెలుసు, సోషల్ మీడియా ద్వారా కావాలనే పదేళ్లు తప్పుడు ప్రచారాలు చేసింది కాంగ్రెస్ పార్టీ, ప్రతి కార్యకర్తకు బీ ఆర్ ఎస్ పార్టీ అండగాఉంటారు. కోరుకంటి చందర్ మాట్లాడుతూ గడపగడప కు సంక్షేమ పథకాలు చేరిన విజయం సాధించలేక పోయాం, బీ ఆర్ ఎస్ చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించడంలో విఫలం అయ్యాం అభివృద్ధి గురించి ఆలోచించాం కానీ, ప్రచారాలకు దూరంగా ఉన్నాం తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను నెరవేర్చడం లేదు. పుట్ట మధు మాట్లాడుతూ మంథని లో ఒకే కుటుంబ పాలన కొనసాగుతుంది కాంగ్రెస్ పార్టీ నోట్ల సంచులతో కోట్లు పంచి అధికారం లోకి వచ్చారు. అయినా 72 వేల ఓట్లు నాకు వేశారు అంటే నేను చేసిన సేవలే హ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నన్ను చంపాలని చూస్తున్నారు పార్లమెంట్ ఎన్నికల లోపే నన్ను చంపాలని చూస్తున్నారు చావుకు భయపడను, చచ్చే వరకు ప్రజలకోసం పని చేస్తా పెద్దపల్లి జడ్పీటిసి లను కాంగ్రెస్ పార్టీ ప్రలోబాలకు గురి చేసిన ఎవరు కాంగ్రెస్ లోకి వెళ్ళలేదు నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాను

## టీపీసీసీ అధికార ప్రతినిధిగా
# భరత్ గాంధీ రెడ్డి నియామకం



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీలో ఆయా జిల్లాల్లో ఖాళీగా ఉన్న పదవుల భర్తీని చేపట్టింది టీపీసీసీ. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా టీపీసీసీ అధికార ప్రతినిధిగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ కు చెందిన జె. భరత్ గాంధీ రెడ్డిని నియమించారు. ఇందుకు సంబంధించిన నియామకపత్రాన్ని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహ్మా రెడ్డి భరత్ గాంధీ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా భరత్ గాంధీ రెడ్డి మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి, సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న ప్రతీ పథకాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు.

## ప్రభుత్వ బాలికల పాఠశాలలో
# స్వయం పరిపాలన దినోత్సవం

**- బహుమతులు అందజేసిన ప్రధాన ఉపాధ్యాయురాలు పొద్దర్ రేఖ**



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్)** మెదక్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొద్దర్ రేఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలు ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థుల తో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు.
ఈ స్వయం పరిపాలన దినోత్సవం లో జిల్లా కలెక్టర్ గా గీతికా, డిఇఓ గా మెహెక్, ఎంఈఓ భాను, డిఎస్వో గా సాయి వర్ణికా,నోడల్ అధికారిగా శ్రావ్య, స్పెషల్ ఆఫీసర్ గా తూర్పు భవాని, ప్రధాన ఉపాధ్యాయులు గా పల్లవి, ఉపాధ్యాయులు గా ఇంగ్లీష్ అక్షయ , హిందీ అధ్యపకురాలు గా మదురి దివ్య, , బయాలజీ సోషల్, అధ్యపకురాలు గా హన్సిక, సైన్స్, సద్గుణ,నిఖిత హిందీ, తెలుగు శివాని,లహరిప్రవళిక,శ్రీహర్ష సాంఘిక శాస్త్రం, గణితం అధ్యపకురాలు గా తన్విర్ ,స్పందన, ఫిజిక్స్, లో వనజ ,అఫ్రీన్ తో పాఠశాల లో విద్యార్థుల కు పాఠాలు బోధించి తమ ప్రతిభను కనబరిచారు. దింట్లో ఉత్తమ బోధన చేసిన విద్యార్థులను అభినందించారు. ఏ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంతోషిని, అరుణ, లావణ్య, పుష్పాలత, హేమలత, కేశవి,అస్మా, స్వప్న తో పాటు సిబ్బంది ఉన్నారు.

## ఆపరేషన్ స్మైల్ లో 718 బాల కార్మికుల గుర్తింపు



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** సైబరాబాద్ కమిషనరేట్లో ఈయేడు జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్ నిర్వహించగా 718 మంది బాల కార్మికులకు విముక్తి కల్పించినట్లు పోలీసులు తెలిపారు. ఇందులో ఆపరేషన్ స్మైల్ లో భాగంగా సైబరాబాద్ కమిషనరేట్లో మొత్తం 11 బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు వివిధ పరిశ్రమలు, కంపెనీలు, ఇతర సంస్థలపై రెస్క్యూ కార్యకలాపాలను నిర్వహించారు. మైనర్ యాచక పిల్లలపై ప్రత్యేక డ్రైవ్ను నిర్వహించడమే కాకుండా తప్పిపోయిన పిల్లలను కనుగొనడానికి "దర్పన్యాప్" లో వాటిని అప్లోడ్ చేసినట్లు తెలిపారు. కాగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 718 చిన్నారులు రక్షించగా వీరిలో 301 బాలురు, 28 మంది బాలికలు తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు కాగా, 360 మంది బాలురు, 29 మంది బాలికలు ఇతర రాష్ట్రాలకు చెందినవారని వివరించారు.

## పార్లమెంటు ఎన్నికల కోసం కౌంటింగ్
# సెంటర్,స్ట్రాంగ్ రూం ల పరిశీలన

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా .**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మెదక్ జిల్లాలో ఉన్న నర్సాపూర్ నియోజకవర్గం లో బి వి ఆర్ ఐ టి ఇంజనీరింగ్ కళాశాల లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్,స్ట్రాంగ్ రూంలను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఎన్నికల సంఘం సూచనలతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం బి వి ఆర్ ఐ టి ఇంజనీరింగ్ కళాశాల లో కౌంటింగ్ సెంటర్, స్ట్రాంగ్ రూం లను పరిశీలించడం జరిగిందన్నారు.పార్లమెంట్ ఎన్నికల కోసం నర్సాపూర్ నియోజకవర్గం లో ఉన్న బి వి ఆర్ ఐ టి కళాశాలలో 5 సెగ్మెంట్ లకు కౌంటింగ్ సెంటర్, ఒక పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ సెంటర్ ను ,ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల లో 2 సెగ్మెంట్ లకు కౌంటింగ్ సెంటర్ లను ఏర్పాటు దిశగా ఏర్పాట్లు చేస్తున్నామని , కౌంటింగ్ సెంటర్,స్ట్రాంగ్ రూంలలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు,నర్సాపూర్ఆర్డీఓశ్రీనివాసులు,తహశీల్దార్ కమలద్రి, బి వి ఆర్ ఐ టి కళాశాల ప్రిన్సిపాల్ బాపిరాజు,ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్ బిక్షపతి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాకు ప్రాణహాని ఉంది..!

**- సైబర్ క్రైమ్ లో ఫిర్యాదు చేసిన వైయస్ సునీతరెడ్డి**
**- వివరాలు వెల్లడించిన డీసీపీ శిల్పవల్లి**



**శేరిలింగంపల్లి ( ప్రశ్న న్యూస్)** తనకు ప్రాణహాని ఉందని, సోషల్ మీడియాలో చంపుతామంటూ మెసేజ్ లు చేస్తున్నారని వైఎస్ వివేకానంద కూతురు సునీత రెడ్డి సైబరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ శిల్పవల్లికి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగాదీసీపీ శిల్పవల్లి మాట్లాడుతూ డాక్టర్ వైయస్ సునీత సైబర్ క్రైమ్ లో పిర్యాదు చేస్తూ తనకు ప్రాణహాని ఉందని,ఈ మధ్యకాలంలో కొందరు సోషల్ మీడియాలో చంపుతాం అని పోస్టులు పెడుతున్నారని పిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆ పోస్టులను ప్రస్తావిస్తూ ఫిర్యాదు చేశారన్నారు. పోస్టులు పెట్టిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరినట్లు చెప్పారు.లేపేస్తాం అని అర్థం వచ్చే విధంగా పోస్టులు ఉన్నాయని, ఈ తరహా బెదిరింపులు ఎక్కువ అవుతున్నాయని, చర్యలు తీసుకోవాల్సిందిగా వైయస్ సునీత కోరారని సైబరబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ శిల్పవల్లి తెలిపారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గం పెండింగ్
# పనులు పూర్తి చేయాలి

**- అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు**
**- సమీక్షలో ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ హెచ్చరిక**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పెండింగ్ పనులు, పలు సమస్యలు, చేపట్టే అభివృద్ధి పనులపై జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో, కార్పొరేటర్లతో శుక్రవారం ఎమ్మెల్యే అరికపూడి గాంధీ సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చందానగర్ సర్కిల్, శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని డివిజన్లలలో నెలకొన్న పలు సమస్యలకు పరిష్కారాలు చేపట్టే పలు అభివృద్ధి పనులతో ప్రజల ఇబ్బందులను తీర్చే విదంగా చర్యలు చేపట్టే విధంగా పలు సూచనలు ఇచ్చారు.అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా నిర్వహించి చేపట్టవలసిన పనులలో జాప్యం నివారణకు చర్యలు,రోడ్లు, నాలా నిర్మాణ పనులు, పార్క్ లు ఏవైతే పెండింగ్ లో ఉన్నవో వాటిని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని, అదేవిధంగా టెండర్లు పూర్తయిన పనులను వెంటనే చెప్పట్టాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. పనులు తీసుకొని జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో జిహెచ్ఎంసి అధికారులు, ఎస్.ఈ శంకర్ నాయక్, ఈఈ శ్రీనివాస్, ఈఈ శ్రీకాంతిని, డీఈలు రమేష్, దుర్గాప్రసాద్, శిరీష, విశాలాక్షి , ఏఈలు రమేష్, సునీల్, జగదీష్, ప్రశాంత్, ప్రతాప్, సంతోష్ రెడ్డి, చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్, ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డి, సింధు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సాయి బాబా పాల్గొన్నారు.

## శిల్పారామంలో నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్పో



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** మాదాపూర్ లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్పో గాంధీ బుణాకర్ మేళ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు నటరాజ కూచిపూడి కల నిలయం హిమబిందు,శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన సందర్శకులను ఎంతగానో అలరించింది. బాలగోపాలా తరంగం, దేవ దేవం భజే, గరుడ గమన, ఓం శర్వాని, మండూక శబ్దం, దేవి స్తుతి,జతిస్వరం,అన్నమాచార్య కీర్తన,రామదాసు కీర్తన,శివాష్టకం, కొలువైతివారంగా సాయి మొదలైన అంశాలను అక్షయ,వైష్ణవి,త్రిలోక్య, శ్రావణి,శాన్వి గాయత్రీ,హంసినీ,కృషిక రెడ్డి,దీక్షిత, శ్రీవల్లి మొదలైన కళాకారులూ ప్రదర్శించి చూపరులను మెప్పించారు.

## టీ వర్క్స్లో మొబైల్ రోబోటిక్స్ వర్క్ షాప్



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** ఐట్రిపుల్ ఈ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొని రోబోటిక్స్ తయారు చేసి అందరిని ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ సుదర్శన్ జయబాలాన్ మాట్లాడుతూ,విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యం చాలా అవసరమన్నారు.పోటీ ప్రపంచంలో రోబోటిక్స్ ప్రాముఖ్యత పెద్ద ఎత్తున ఉందాన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సొంత నైపుణ్యంతో రోబోటిక్స్ తయారు చేసే అవకాశం కల్పించి,వారిలో ఉన్న ప్రతిభను గుర్తిస్తే భవిష్యత్తులో విజయ ఆవకాశాలు అద్భుతంగా వుంటాయన్నారు.ఈ కార్యక్రమంలో టీ వర్క్స్ సీఈఓ ఆనంద్, మౌనిక,తేజస్విని,గోకరాజు రంగరాజు కాలేజీ,శ్రీనిధి ఇంజనీరింగ్ కాలేజీ, విఎన్ఆర్ కాలేజీ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్లలో ఉహాకందని అభివృద్ధి సాధించాం

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రావణి**
**- జగిత్యాలలో "గావ్ చలో బస్తీ చలో" కార్యక్రమం**

**జగిత్యాల :** బీజేపీ నేతృత్వంలోని ప్రధాని మోడీ నాయకత్వంలో గత పదేళ్లలో దేశం ఉహాకందని అభివృద్ధి సాధించిందని జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి అన్నారు. "గావ్ చలో బస్తీ చలో" అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జగిత్యాల పట్టణ ప్రవాసి ఈ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్. బోగ శ్రావణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బోగ శ్రావణి మాట్లాడుతూ."గావ్ చలో బస్తీ చలో" అభ్యన్ కార్యక్రమంలో భాగంగా ఈ ప్రవాసి కార్యకర్తలు ప్రతి వార్డ్ లో ప్రతి వీధికి వెళ్లాల్సి ఉంటుందన్నారు. వార్డ్ స్థితిగతులను పరిశీలించి అ వార్డ్ లో బూత్ కమిటీలను అధ్యయనం చేసి అక్కడ ఉన్నటువంటి వివిధ సంఘాల నేతలను, కవులు, కళాకారులు, క్రీడాకారులను కలిసి కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి , సంక్షేమ పథకాల గురించి వివరించి ఆ వార్డ్ లోని సమస్యల గురించి చర్చలు జరపాలని కార్యకర్తలకుశ్రావణి సూచించారు. బీజేపీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోవు లోక్ సభ ఎన్నికల్లో ప్రజల మద్దతు కూడగొట్టి యావత్ దేశ ప్రజలను విశ్వాసాన్ని చురగొనాలని శ్రావణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, సిరికొండ రాజన్న,రంగు గోపాల్, కన్వీనర్ గాదాసు రాజేందర్, కో కన్వీనర్ బడే శంకరన్న, పవన్ సింగ్, బైరి రాజేందర్, మామిడాల రాజగోపాల్, మర్రిపల్లి సాగర్ మమత, లక్ష్మి, పుష్ప, మధురిమ బూత్ అధ్యక్షులు , బిజెపి నాయకులు, కార్యకర్తలు, పట్టణ పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన లేమితో
# పెరుగుతున్న కాలుష్యం

**- ప్రపంచ చిత్తడి నేలల పరిరక్షన దినోత్సవంలో పాల్గొన్న మంత్రి**

**హైదరాబాద్** ప్రభుత్వ కృషికి ప్రజల భాగస్వామ్యం తోడైతేనే పర్యావరణ సమతుల్యత సాధ్యపడుతుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా నెక్నంపూర్ సరస్సు వద్ద నిర్వహించిన 'చిత్తడి నేలల పరిరక్షణ దినోత్సవం వేడుకలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటడంతో పాటు, చిత్తడి నేలలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ఎగ్జిబిషన్ స్టాళ్ళను మంత్రి పరిశీలించారు. విద్యార్థులను ఆసక్తిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మంత్రితో చేయి కలిపేందుకు ఉత్సాహం చూపారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ, చిత్తడి నేలల సంరక్షణకు అనుసరించాల్సిన విధానాల పై మంత్రి సురేఖ మాట్లాడారు. పూర్వకాలంలో కాలుష్యం ఉండేది కాదని, జనాభా పెరుగుతున్న కొద్దీ ప్రజలు అవగాహన లేమితో బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తుంటంతో కాలుష్యం పెరుగుతున్నదన్నారు. నాడు రసాయనాల ప్రభావంలేని ఆహారాన్ని తిన్నవారు వయస్సు మీద పడినా ఆరోగ్యంగా ఉంటే, నేడు 30 ఏళ్ళు దాటితే చాలు బిపి, షుగర్, కాళ్ళ నొప్పులంటూ అనారోగ్యంబారిన పడుతున్నారని అన్నారు. ప్రజలు తమ ఇల్లు పరిశుభ్రంగా ఉంటే చాలనే దృక్పథంతో సామాజిక బాధ్యతను విస్మరిస్తూ పరిసరాలను అపరిశుభ్రంగా మారుస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. బాధ్యతారాహిత్యమైన ప్రవర్తనతో పరిసరాలు అపరిశుభ్రమై, పీల్చే గాలి, తినే తిండి, తాగే నీరు కలుషితమవుతున్నాయని అన్నారు. ప్లాస్టిక్ మానవాళి పట్ల శాపంగా మారిందని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల స్థానంలో పేపర్ బ్యాగులను వాడాలని ప్రజలకు మంత్రి పిలుపునిచ్చారు.మనం ఏదైనా కార్యాన్ని అంతఃకరణ శుద్ధితో ఆచరించినప్పుడే, ఇతరులకు చెప్తే ఆచరిస్తారని చెప్తూ ఆధ్మాత్మిక గురువు రామకృష్ణ పరమహంస జీవితంలోని ఒక ఘట్టాన్ని ప్రస్తావించారు. పాఠశాలల ఉపాధ్యాయులు, యాజమాన్యాలు పర్యావరణ పరిరక్షణ దిశగా విద్యార్థులను ప్రోత్సాహించాలని సూచించారు. పర్యావరణ పరిక్షణలో కీలకమైన చిత్తడి నేలలను కలుషితాల బారి నుంచి రక్షించినప్పుడే మానవ మనుగడకు, ఇతర జీవరాశుల మనుగడకు అనుకూల వాతావరణం నెలకొని ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. రామ్ సర్ ఒప్పందం లో పేర్కొన్న ప్రమాణాలకు అనుగుణంగా భారతదేశంలో 74 వెట్ ల్యాండ్ స్పాట్స్ ఉండగా, తెలంగాణ ప్రస్తుతానికి అమీన్ పూర్ లో ఒక వెట్ ల్యాండ్ స్పాట్ ను గుర్తించినట్లు మంత్రి తెలిపారు. టూరిస్టులు సేదతీరడానికి వెట్ ల్యాండ్ స్పాట్స్ చాలా ఆహ్లాదకరంగా ఉంటాయని, వీటిని టూరిస్ట్ డెస్టినేషన్ లుగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. ప్రభుత్వ కార్యాచరణకు తోడు ప్రజల సహకారం తోడైతే చిత్తడి నేలల పరిరక్షణ మహాకార్యం విజయవంతమవుతుందని పిలుపునిచ్చారు. చిత్తడి నేలల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, తెలంగాణ స్టేట్ బయోడైవర్సిటీ బోర్డ్ సెక్రటరీ కాళీచరణ్ ఎస్ ఖర్తడే, ఎం. సునీల, శిల్పా శర్మ తదితర అధికారులు పాల్గొన్నారు.

# క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

**- ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్**
**- జాతీయ స్థాయి లో ఉత్తమ ప్రతిభ చాటిన స్కేటింగ్ క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే**

**జగిత్యాల** క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్ ఆన్నారు. జగిత్యాల పట్టణానికి చెందిన అద్వైత్, అభినవ్ సాయి, ప్రీతం స్పీడ్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన జాతీయ స్థాయి స్పీడ్ స్కేటింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మరియు బ్రాంజ్ మెడల్ సాధించి ,ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే క్వార్టర్స్లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలువగా ఎమ్మెల్యే క్రీడాకారులను సత్కరించి, అభినందించారు. ఆరోగ్యమే మహా భాగ్యం ఆని,విద్యార్థులకు విద్య ఎంత ముఖ్యమో క్రీడలు శారీరక దృఢత్వానికి అంతే ముఖ్యమని ఆన్నారు..పిల్లలు క్రీడల్లో రాణించడానికి తల్లి దండ్రులు,ఉపాధ్యాయుల పాత్ర కీలకం అన్నారు.నేటి సాంకేతిక, సోషల్ మీడియా లతో పిల్లలో క్రీడా స్ఫూర్తి తగ్గిందన్నారు. మంచి ఆరోగ్యం మంచి అలవాట్లకు క్రీడలు ఎంతో అవసరం ఆని ,గ్రామీణ,చిన్న పట్టణాల స్థాయి నుండి క్రీడా కారులు ఎదగాలన్నారు. క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తామని,క్రీడాకారుల కోసం అన్ని మౌలిక సదుపాయాల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తామన్నారు.స్కేటింగ్ కోసం ట్రాక్ ఏర్పాటుకు నిదులు మంజూరు చేస్తా అని తెలిపారు. పిల్లలు క్రీడల్లో రాణించడానికి తల్లి దండ్రులు,ఉపాధ్యాయుల పాత్ర కీలకం అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు దావ సురేష్ ,మతులపురం శేఖర్,వంశీ బాబు,రవి శంకర్,శరత్ రావు,నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడిని అశోక్ గౌడ్‌ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్





**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్)** నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఇంచార్జ్ సర్పంచ్ మరియు బిసి సెల్ మండల అధ్యక్షుడు వార్డ్ సభ్యులు ఉప సర్పంచ్ ఇలా ఎన్నో పదవులు ఆశించి రెడ్డిపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి గ్రామ అభివృద్ధికి ఎనలే విధంగా కష్టపడి ప్రజల మనిషిగా ప్రజలే తన బంధువుగా భావించి ఎనలేని విధంగా గ్రామంలో మంచి పేరు ప్రఖ్యాతను సంపాదించుకున్న మనసున్న నాయకుడు రెడ్డిపల్లి ఉప సర్పంచ్ అశోక్ గౌడ్ ఈయన చేసిన సేవలను చూసి ఐదు సంవత్సరాలలో ప్రతిపక్షంలో ఉండి కూడా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా చేరవేర్చారు ఇంచార్జ్ సర్పంచిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత గ్రామంలో చిన్న పెద్ద అని తేడా లేకుండా అందర్నీ కలుపుకుంటూ ప్రతినిత్యం ప్రజాసేవకే పరిమితమైన ఏకైక సర్పంచ్ అతడే రెడ్డిపల్లి అశోక్ గౌడ్ మీరు చేసిన అభివృద్ధిని రెడ్డిపల్లి గ్రామ ప్రజలు ఎప్పటికీ మరువలేనిది మరియు రాబోయే కాలంలో మా యొక్క రెడ్డిపల్లి గ్రామ ప్రజల కోసం నిత్య పనిచేసే నాయకుడు అశోక్ గౌడ్ కి ఎల్లవేళలా తోడుగా ఉంటామని రెడ్డిపల్లి గ్రామ ప్రజలు కోరుకున్నారు రెడ్డిపల్లి గ్రామా అభివృద్ధిని చూసి అధికారులు ప్రజాప్రతినిధులు ప్రశంస జల్లులు కురిపించారు

### అశోక్ గౌడ్‌ని అభినందించిన డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

సర్పంచులు ఉపసర్పంచులు పదవి కాలం జనవరి నాటికి పదవి ముగించడంతో నర్సాపూర్ మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు అశోక్ గౌడ్ ని శాలువతో పూలమాలతో ఘనంగా సత్కరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డిపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో మరియు సంక్షేమ పథకాలలో ముందుకు తీసుకెళ్లిన ఉప సర్పంచ్ అశోక్ గౌడ్ ను అభినందించారు

చిన్న వయసులోనే ప్రజాసేవ చేయడం ఎంతో అదృష్టమన్నారు భవిష్యత్తులో కూడా మరెన్నో అభివృద్ధి తో ప్రజా సేవ చేయడానికి ఆ భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఆశీస్సులు ఉండాలని వారు మనసారా కోరుకున్నట్లు అతి చిన్న వయసులోని రాజకీయంలో వచ్చి అన్ని పదవులు అనుభవించి మరెన్నో ఉన్నత పదవులకు ఆశించి ప్రజల మన్నులను పొందాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయ గౌడ్ కోరుకున్నారు .

## వాడి గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా

# ఛార్జ్ తీసుకున్న ఎస్. దామోదర్ రావు

**- సమస్యలు ఒక్కొక్కటి పరిష్కారం దిశగా అడుగులు వేస్తాం**



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం కేంద్రంలో వాడి, హొన్నాజీ పేట్, నడిమి తాండా గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ గా ఎస్. దామోదర్ రావు ఏఈ ( అర్ డబ్ల్యు ఎస్) శుక్రవారం ఛార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలు ఒక్కొక్కటి పరిష్కరించుకుందామని, గ్రామస్తులు, వీడిసి సభ్యులు సహకరించాలని కోరారు. గ్రామంలో ఉన్న ముఖ్యమైన సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని తెలిపారు. నీటి సమస్య ఉందా అని అడిగి తెలుసుకున్నారు. వాడి చిన్న గ్రామపంచాయతీ అయినందున తొందరగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. అనంతరం ఆవెన్యూ ప్లాంటేషన్ ను గ్రామ పంచాయతీ సెక్రటరీ తో పాటు పరిశీలించారు. గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా ఛార్జ్ తీసుకున్న దామోదర్ రావు ను వాటి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ప్రభు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ షేఖ్ ఇలియాస్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ కుందేళ్ళ ప్రభు, తెడ్డు భాస్కర్, మాజీ వార్డు మెంబర్ సువర్ణ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ 3 వ.అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్



**భద్రాచలం (ప్రశ్న న్యూస్ )** భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మార్చి నెలలో రాజీవ్ గాంధీ మూడవ అంత రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పోదాం వీరయ్య యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు టి పి సి సి స్టేట్ కోఆర్డినేటర్ ఎస్టి సెల్ తెల్లం నరేష్ నిర్వాహకులు బసవరాజు ఏసు బట్ట విజయ్ గాంధీ ఒక ప్రకటనలో తెలిపారు. టోర్నమెంట్ లో విజేతకు ప్రైజ్ మనీ. 1.రూ 50,116 2.రన్నర్స్ కు రూ.25 వేలు 3.సెమీస్కు చేరిన ఒక్కొక్క జట్టుకు రూ.10,000 లతో పాటు వ్యక్తిగత బహుమతులు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. టోర్నమెంట్లో పాల్గొనుటకు ఆసక్తి గల జట్లు తమ ఎంట్రీ ఫీజులో 1200 పంపించగలరు పూర్తి వివరాలకు తెల్లం నరేష్ 9493674170, 9014848121, 9666983133, 8790032242 నెంబర్ ను సంప్రదించాలని సూచించారు

## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి

# అఖండ విజయం: రామిడి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటుందని మేడ్చల్ జిల్లా ట్రేడ్ కామర్స్ సెల్ కన్వీనర్ రామిడి వెంకట్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బిజెపి పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు గా నియమితులైన సందర్భంగా డాక్టర్ శిల్పారెడ్డి ని కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ బలంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, రాష్ట్రంలో బిజెపి పార్టీ కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని బిజెపి పార్టీకి కార్యకర్తల బలం మెండుగా ఉందని, పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక స్థానాలు బిజెపి పార్టీ గెలుచుకుంటుందని నరేంద్ర మోడీ ముచ్చటగా మూడవసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ ఎన్ని కుట్రలు, తంత్రాలు, చేసిన తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకోవడం ఖాయమని ఈ సందర్భంగా రామిడి వెంకట్ రెడ్డి అన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గం

# పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**- అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు - సమీక్షలో ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ హెచ్చరిక**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పెండింగ్ పనులు, పలు సమస్యలు, చేపట్టే అభివృద్ధి పనులపై జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో, కార్పొరేటర్లతో శుక్రవారం ఎమ్మెల్యే అరికపూడి గాంధీ సమీక్షించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చందానగర్ సర్కిల్, శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలకు పరిష్కారాలు చేపట్టే పలు అభివృద్ధి పనులతో ప్రజల ఇబ్బందులను తీర్చే విదంగా చర్యలు చేపట్టే విధంగా పలు సూచనలు ఇచ్చారు.అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా నిర్వహించి చేపట్టవలసిన పనులలో జాప్యం నివారణకు చర్యలు,రోడ్లు, నాలా నిర్మాణ పనులు, పార్క్ లు ఏవైతే పెండింగ్ లో ఉన్నవో వాటిని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని, అదేవిధంగా టెండర్లు పూర్తయిన పనులను వెంటనే చెప్పట్టాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. పనులు తీసుకొని జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో జిహెచ్ఎంసి అధికారులు, ఎస్.ఈ శంకర్ నాయక్, ఈఈ శ్రీనివాస్, ఈఈ శ్రీకాంతిని, డీఈలు రమేష్, దుర్గాప్రసాద్, శిరీష, విశాలాక్షి , ఏఈలు రమేష్, సునీల్, జగదీష్, ప్రశాంత్, ప్రతాప్, సంతోష్ రెడ్డి, చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్, ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డి, సింధు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సాయి బాబా పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై హెచ్ఎండీఏ కొరడా

**- కూల్చివేతలను అడ్డుకునేందుకు స్థానికుల ప్రయత్నం**

**- మియాపూర్ ఎం ఏ నగర్ లో ఉద్రిక్తత**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎం ఏ నగర్ లో వెలిసిన అక్రమ నిర్మాణాలపై హెచ్ఎండీఏ, రెవెన్యూ అధికారులు కొరడా ఝులిపించారు.మియాపూర్ డివిజన్ పరిధిలోని 100, 101 సర్వేనం లో గల ఎంఏ నగర్ లో



పదుల సంఖ్యలో వెలిసిన అక్రమ నిర్మాణాలను జేసిబీ సాయంతో కూల్చివేశారు. అక్రమ నిర్మాణాల కూల్చివేతకు ఉదయం 8 గం లకు మియాపూర్ పోలీసుల సాయంతో హెచ్ ఎం డి ఎ , రెవెన్యూ అధికారులు అక్కడకు చేరుకున్నారు. దీంతో అక్రమ నిర్మాణాలు కూల్చి వేస్తుండగా స్థానికులు అడ్డుకునే ప్రయత్నం చేయగా ఈ క్రమంలో కొంత ఉద్రిక్తత నెలకొంది. హెచ్ ఎం డీ ఏ అసిస్టెంట్ ఎస్టేట్ ఆఫీసర్ గౌతం మాట్లాడుతూ.. 100, 101 లో వెలిసిన అక్రమ నిర్మాణాలపై పిర్యాదులు అందాయి. దీంతో సుమారు 30మంది అధికారులు, రెవెన్యూ సిబ్బంది అక్కడకు చేరుకొని అక్రమాలను కూల్చివేశామన్నారు. ప్రభుత్వ స్థలాలను ఎవరైనా అక్రమిస్తే ఉపేక్షించేది లేదని క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు వెనకాడమని హెచ్చరించారు.

## ఏటూరునాగారం గ్రామపంచాయతీకి

# ప్రత్యేక అధికారిగా దామోదర స్వామి



**ఏటూరు నాగారం(ప్రశ్నన్యూస్)** గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారుల పరిపాలన మొదలైంది. తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల సర్పంచుల పదవి కాలం జనవరి 31 వరకు ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను గ్రామ పంచాయతీలకు నియమించారు.ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని ఏటూరు నాగారం గ్రామపంచాయతీకి టీవీ దామోదర స్వామి( ఏవో, ఐటీడీఏ ) ను నియమిస్తూ ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఉత్తర్వులు జారీ చేయగా విధుల్లోకి చేరిన. టీవీ దామోదర స్వామి కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ములుగు జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బట్ట మురళీకృష్ణ ఉపాధ్యక్షులు మాచర్ల నాగేశ్వరరావు.

## ఈ మార్చి వరకు 100% టాక్సీ వసూలు చేయాలి



**ధర్పల్లి( ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ గ్రామ సర్పంచులు ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవి విరమణ పొందిన సందర్భంగా వారి స్థానంలో ప్రత్యేక అధికారులను నియమించిన కలెక్టర్ ఆదేశాల మేరకు జరిగింది. ఈ స్థానంలో ప్రత్యేక అధికారులు ట్యాగ్సేషన్, శానిటేషన్, ప్లాంటేషన్, ఇలా అన్నిటిపై శ్రద్ధ పెట్టాలి ఒక్క చెట్టు కూడా ఎండిపోవద్దు స్మశాన వాటికలో ఉన్న చెట్లు గాని పల్లె ప్రకృతి చెట్లు గాని ఒకటి కూడా ఎండిపోకుండా చూసుకోవాలని గ్రామ కార్యదర్శులను ఆదేశించడం అయినది అలాగే ప్రతి గ్రామపంచాయతి ఈ మార్చి వరకు 100% ట్యాక్సీలు వసూలు చేయాలని కోరుతున్నాను అని ధర్పల్లి ప్రత్యేక అధికారి ఎంపీడీవో కొండా లక్ష్మణ్ అన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

**- ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లెప్రాలజిస్ట్‌కోశాధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి**

**- స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాలలో ప్రపంచ కుష్టు వ్యాధి నివారణ పై అవగాహన సదస్సు**

**- హాజరైన కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్**



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** రామంతపూర్ లోని స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాలలో ప్రపంచ కుష్టు వ్యాధి నివారణపై శుక్రవారం అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లెప్రాలజిస్ట్ ట్రెజరర్ డాక్టర్ రాజ్యలక్ష్మి, స్ఫూర్తి విద్యా సంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులందరూ చర్మవ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ముఖ్యంగా శరీరంపై ఏర్పడే మచ్చలను గమనించి వాటికి స్పర్శ ఉందా లేదా అని గమనించాలన్నారు.స్పర్శ లేకపోతే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. కాబట్టి విద్యార్థులందరూ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

విద్యార్థులు చదువుతోపాటు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. అందుకే ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారు. మనం ఆరోగ్యంగా ఉంటేనే మన దేశం కూడా ఆరోగ్యకరంగా మారుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కుష్టు వ్యాధి లక్షణాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఇంటర్నేషనల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా . నరసింహారావు, డా. సుజయ్ సునీత సహకారంతో కుష్టు వ్యాధి నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను. అనంతరం కకళాశాల చైర్మన్ సురేష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని కోరారు. సమయానికి భోజనం చేయాలని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, అబ్బాస్ ,రోషన్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# బోయిన్ పల్లి మార్కెట్లో మూటలతో మాటల యుద్ధం

- కరెంట్ కన్నా పవర్ ఫుల్ రైతన్న
- అన్నదాతతో పెట్టుకుంటే ప్రభుత్వాలు కూలిపోయిన వైనం
- బోయిన్ పల్లి మార్కెట్లో ఖద్దర్ చొక్కాలతో హడలెత్తిస్తున్న ట్రేడర్స్
- ఆసియాలోనే నంబర్ వన్ గా ఉన్న ఏఎంయాబిలో,నిత్యం అంతర్గత గొడవలే
- రాష్ట్రంలో బక్క చిక్కుతున్న రైతులు, మార్కెట్లో అజమాయిష్ చెలాయిస్తున్న ట్రేడర్స్
- అంతర్గత పోరుతో రోడ్ ఎక్కుతున్న కమిషన్ ఏజెంట్లు
- నాలుగు ఎకరాల భూమితో రైతన్న, రాబందులుగా మారుతున్న రాంబాబులు






**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డులో నిన్న శుక్రవారం రోజున వినూత్న సంఘటన చోటుచేసుకుంది. ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్ గా గుర్తింపు పొందిన బోయిన్ పల్లి కూరగాయల మార్కెట్ 2001 డిసెంబర్ 20న మోండా నుండి విడిపోయి బోయిన్ పల్లి మార్కెట్ గా రూపాంతరం చెందిన విషయం విదితమే,అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ శాఖ మంత్రి, డైరెక్టర్ దేశంలో ఎక్కడ లేని విధంగా బోయిన్ పల్లి మార్కెట్లో 175 మందికి కమిషన్ ఏజెంట్లకు ఓనర్ షిప్ అధికారాలను కట్టబెడుతూ, లైసెన్సులను జారీ చేశారు."అసలు కిటుకు ఇక్కడే ఉంది" మార్కెట్లో ఉండాల్సిన 175 మంది కమీషన్ ఏజెంట్లు, కాస్త 300 పైచిలుకు బినామీ పేర్లతో వివిధ రకాల ఓనర్షిప్పులతో వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తుంటే.. అడ్డుకోవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో, దీన్ని అణువుగా తీసుకున్న ట్రేడర్స్ ఇష్టారాజ్యంగా పెట్రేగిపోతున్నారు.

1966 వ్యవసాయ చట్ట ప్రకారం లైసెన్స్ పత్రంలో పొందుపరిచిన నియమాలను ఉల్లంఘిస్తూ,ఒక్కొక్క కమిషన్ ఏజెంటు,ఇద్దరు మొదలుకొని నలుగురు వరకు కిరాయికి యిస్తూ లక్షల్లో దండుకుంటున్నారు. కేవలం వేళ్ళ మీద లెక్కపెట్టినంత మందే వ్యాపారం నిర్వహించడం శోచనీయం. ఈ నేపథ్యంలో సదరు కమీషన్ ఏజెంట్ కి గత మూడు రోజుల క్రితం రైతు పండించిన సరుకు అత్యధికంగా రావడంతో పార్కింగ్ స్థలంలో అన్లోడ్ చేయడంతో యార్డులో ఉన్న ఇతర కమిషన్ ఏజెంట్లు ఒక్కసారిగా ముప్పేట దాడి చేశారు.ఇదే విషయాన్ని గ్రేడ్ వన్ అధికారి దృష్టికి తీసుకెళ్లగా... రైతుకు బాసటగా నిలిచారు ఆ కార్యదర్శి. వచ్చిన కమిషన్ ఏజెంట్లకి రైతు తీసుకొచ్చిన సరుకుకు అండగా ఉంటూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడడమే మా బాధ్యత అంటూ ట్రేడర్స్ కి సమాధానమివ్వడంతో, అదిగాక మీ అంతర్గత విభేదాలను బహిర్గతం చేసుకుంటే మీకే నష్టమంటూ హితవు పలికారు.

### వ్యవసాయ చట్టం ఏం చెప్తుంది.?

1966 వ్యవసాయ చట్ట ప్రకారం నేలలో పండిన ప్రతి గింజను వ్యవసాయ అధికారులు అన్నదాతకు వెన్నంటి ఉంటూ, పండించిన సరుకుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడడమే వారి విధి విధానాలు, అనివార్య కారణాలవల్ల కమిషన్ ఏజెంట్లు రైతు పండించిన సరుకుకి అడ్డుపడ్డ? కృత్రిమ ఇబ్బందులు సృష్టించిన? సంబంధిత యార్డు కార్యదర్శి కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు, ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి లైసెన్సు రద్దు చేసే అధికారం ఉంది అన్న విషయం చట్టం చెబుతోంది. కేటాయించిన ట్రేడర్ కి ఒకే లైసెన్స్ ఒకే త్రాసు కలిగి ఉండాలి. వ్యవసాయ చట్టానికి తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తే చట్టంలో పొందుపరిచిన చర్యలు తీసుకోవడానికి అధికారులకు అధికారం ఉంది.

### రైతన్న ఆవేదన.. రైతు సమన్వయ కమిటీ జాడేది.?

కాలం గడుస్తున్న ప్రభుత్వాలు మారుతున్న రైతుల తలరాత మాత్రం మారడం లేదు. కష్టపడి ఎండనక వాననక చెమటను చిందించి పండిన పంటను మార్కెట్కు తీసుకొస్తే కమిషన్ ఏజెంట్ల పోరుతో రైతుకు పరోక్షంగా నష్టం చేకూర్చే విధంగా వ్యవహరించడంతో రైతు నష్టపోయే పరిస్థితి తలెత్తుతుంది. నిర్ణయిత సమయంలో సరుకు విక్రయించక పోవడం వల్ల కమిషన్ ఏజెంట్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవు,కానీ అన్నదాతకు పూర్తిస్థాయిలో నష్టం వాటిల్లుతుందన్న విషయం తెలిసి కూడా కమీషన్ ఏజెంట్లు ఖయ్యానికి కాలు దువ్వుతున్నారు.గత ప్రభుత్వంలో రైతులకు వెసులుబాటు కల్పించిన, కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో పూర్తిస్థాయిలో రైతులకి పెద్దపీట వేస్తారని, రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రైతులకు న్యాయం జరగలేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గతంలో బోయిన్ పల్లి మార్కెట్లో తూకం విషయంలో ద్వంద్ వైఖరి వహించిన అధికారులు,హమాలీలకు నిరసనగా చేవెళ్ల నుంచి వేలల్లో రైతులు వచ్చి నిరసన వ్యక్తం చేసిన విషయం విధితమే, కానీ ఆరుకాలం శ్రమించి అన్నదాత పండించిన పంటకి, పలువురు ట్రేడర్స్ అడ్డుపడడం ఇది నిజంగా సిగ్గుచేటని, మరోసారి రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని పలువురు రైతులు హెచ్చరించదంతో పాటు గతం పునరావృతం అవుతుందని హితోపలికారు.

చట్టంలో ఉన్న నియమాలను అధికారులు ఆచరణలోకి తీసుకువస్తే రైతులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.మరో విషయం ఏమిటంటే బోయిన్ పల్లి మార్కెట్లో కిరాయి దారులను తొలగిస్తే నిజమైన కమిషన్ ఏజెంట్లు ఎవరో బట్టబయలు కానుందని గుర్తు చేశారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ కో ఆప్షన్ మెంబర్ విద్యా స్రవంతి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు, జిహెచ్ఎంసి మాజీ కోఆప్షన్ మెంబర్, సెయింట్ పీటర్ స్కూల్ ఫౌండర్ విద్యా స్రవంతి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఇంచార్జీ దీప్ దాస్ మున్షి ఆధ్వర్యంలో విద్యా స్రవంతి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. పార్టీ కండువా కప్పి దీపాదాస్ మున్షీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్లు వి వి రాజ్ , రాజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొండేటి శ్రీధర్‌కు దాసి నాగరాజు శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్‌ను శుక్రవారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు దాసి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సీ మోర్చ బలోపేతానికి అందరం కలిసి కట్టుగా కృషి చేయాలని నూతన అధ్యక్షులు కొండేటి శ్రీధర్ సూచించినట్లు దాసి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్‌తో పాటు పలువురు ఉన్నారు.

## ఉర్దూ మీడియం స్కూల్ ను సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** రామాంతపూర్ డివిజన్ ఇంద్ర నగర్ లో ఉర్దూ మీడియం స్కూల్ ను సందర్శించి స్కూల్ పిల్లలతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసినా ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఈ సందర్భంగా స్కూల్ లో తరగతి గదులు మరియు భోజన



వసతులను పరిశీలించి అధ్యాపకులతో మాట్లాడి స్కూల్ కి సంబందించి ఏటువంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే తక్షణమే సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గంథం నాగేశ్వరరావు, సాలార్,శ్రీకాంత్ గౌడ్,బోసాని పవన్ , సూరం శంకర్, మారుతి ,లడ్డు ,అద్విత్,రామకృష్ణ , మరియు మజీద్ పేదలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అండదండలతో రెచ్చిపోతున్న ఫెర్టిలైజర్స్

## - దోపిడి దారుల వలన బలహీన పడుతున్న రైతులు. పట్టించుకోని అధికారులు.?

**కన్నాయిగూడెం(ప్రశ్న న్యూస్)** మండలంలోని బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాజీ ఎంపీపీ జాడి రామరాజు నేత మాట్లాడుతూ ములుగు జిల్లాలోని ఏటూరునాగారం మంగపేట కన్నాయిగూడెం వాజేడు వెంకటాపురం ఆదివాసి దళిత బహుజన వర్గాల సన్న చిన్న కారు రైతులను మంత్రి అండదండలతో ఫెర్టిలైజర్స్ దోపిడీదారులు 35 రూపాయలకు కొనవలసిన మిర్చి 22 రూపాయల నుండి 25 రూపాయల వరకు కొనడం వలన ఒక్క రైతు ఒక ఎకరానికి రెండు లక్షల 50 వేల రూపాయలు పెట్టుబడి పెడితే 25 రూపాయలు కొనడం వలన ఒక ఎకరానికి రైతుకు లక్ష రూపాయలు నష్టం వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఫెర్టిలైజర్స్ వాళ్ళు పురుగుల మందులు పెగసెస్ 250 గ్రాములు ప్యాకెట్ తీసుకుంటే ములుగులో కొంటే 700 రూపాయలు . కన్నాయిగూడెం మండలంలో కొంటే 1300 రూపాయల. నిలువు దోపిడి చేస్తూ ప్రతి ఒక్క పురుగు మందు ప్యాకెట్ కు రెండింతలు రేట్లతో అమ్మి రైతుల్ని నిట్ట నిలువున దోపిడీ చేస్తున్న రెవెన్యూ అధికారులు అగ్రికల్చర్ అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని. కన్నాయిగూడెం మండలంలోని ఫెర్టిలైజర్స్ షాపు వాళ్లు కొంతమంది మంత్రికి దగ్గర అయినందువలన మండలంలో ఫెర్టిలైజర్స్ పెట్టుబడిదారులు సన్న చిన్న కారు రైతులను దోపిడీ చేసిన ఎవరు ఏమి చేయలేరు అనే ఆలోచనతోని ఇక్కడ ఉన్నటువంటి పార్టిలైజర్స్ షాపు వాళ్లు పెట్టుబడి పేరుతో దందా చేస్తున్నారని అన్నారు.రైతులు అప్పుల పాలై ఆత్మహత్య చేసుకునే విధంగా పెట్టుబడిదారీ వ్యవస్థ చేస్తున్నదని. ఇప్పటికైనా ఫెర్టిలైజర్స్ వారి



పైన గాని రైతుల్ని మోసం చేస్తున్న వారి పైన రెవెన్యూ అధికారులు అగ్రికల్చర్ అధికారులు చర్యలు తీసుకోకుంటే రేపు రైతులు పూర్తిగా దివాలా తీసి ఆత్మహత్య చేసుకునే విధంగా ఉన్నారని అన్నారు ఎవరు పడితే వారు పల్లెల్లో ఫెర్టిలైజర్స్ పేరుతో రైతుల్ని నిలువు దేవుడి చేస్తున్న రెవెన్యూ అధికారులు అగ్రికల్చర్ అధికారులు విచ్చలవిడిగా ముడుపులు తీసుకొని ఎవరికి పడితే వారికి లైసెన్స్ ఇవ్వడం వలన విచ్చలవిడి దోపిడీ చేస్తున్నారని. ఇప్పటికైనా అగ్రికల్చర్ అధికారులు ఏజెన్సీ ప్రాంతాలలో పెర్టిలైజర్స్ షాపులకు పర్మిషన్ ఇచ్చేముందు అగ్రికల్చర్ బీఎస్సీ చేశారా అగ్రికల్చర్ పాలిటెక్నిక్ చేశారా అనేది తెలుసుకొని షాపులకు పర్మిషన్ ఇవ్వాలని. అగ్రికల్చరల్ పైన అనుభవం లేని వారికి పర్మిషన్ ఇవ్వడం వలన సర్టిఫికెట్లు ఒకరి షాపులు ఒకరి పైన ఉండటం వల్ల కూడా విచ్చలవిడి దందా చేస్తున్నారనేది అధికారులు తెలుసుకొని వెంటనే ఫెర్టిలైజర్ షాపులను లైసెన్సులు రద్దు చేయాలని. రద్దుచేసి వ్యవసాయం రైతులకు గిట్టుబాటు ధర కలిగించే విధంగా చూస్తూనే.దోపిడిని అరికట్టల్సిన అవసరం అగ్రికల్చర్ అధికారుల పైన ఉందని అన్నారు ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు మరియు అగ్రికల్చర్ అధికారులు ఫెర్టిలైజర్స్ వాళ్ళు ఎక్కడ చదివారు ఎక్కడ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ చేశారు అగ్రికల్చర్ బీఎస్సీ చేశారు అనేది తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నది అదేవిధంగా చట్టరీత్యా చర్యలు తీసుకుని ఫెర్టిలైజర్స్ పై చర్యలు తీసుకొని లైసెన్స్ రద్దు చేయాలని భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీపీ జాడి రామరాజు నేత డిమాండ్ చేశారు.

# ఐఎన్ టియుసి రాష్ట్ర అధ్యక్షులుగా డా.మురహరి

- జాతీయ స్థాయిలో జర్నలిస్టుల సమస్యలపై పోరాటం
- మాజీ డీజీపీ, చీఫ్ సెక్రటరీలను ముప్ప తిప్పలు పెట్టిన వ్యక్తి
- జాతీయ ఎస్సి,ఎస్టీ,బిసి కమీషన్ లలో వందల సంఖ్య లో కేసులు వేసిన ధీరత్వం
- పోలీసులను జాతీయ కమీషన్ల చుట్టూ తిప్పిన ధైర్యశాలి
- పలువురి అభినందనలు
- ప్రజా సేవకి అవకాశం కల్పించిన జాతీయ టీంకు ధన్యవాదలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా డా"బుద్దారం మురహరిని జాతీయ ప్రధాన కార్యదర్శి హౌసిలింద్ర ప్రసాద్ శర్మ, జాతీయ ఉపాధ్యక్షులు, తెలంగాణ,కర్ణాటక ఇంచార్జి ఎ.కె.చౌదరిలు ఈ మేరకు ఆయనకు నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టుల పైన,కార్మికులపైనా జరిగిన దాడులకు వ్యతిరేకంగా బాధితుల పక్షనా నిలబడి అనేక పోరాటాలు చేసి భాదితులకు న్యాయం చేకూరేవరకు విశ్రమించకుండా పని చేసినట్లు గుర్తు చేశారు. ఆ అంకితభావం,తెగింపును చూసి జాతీయ కమిటీ తనకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా అవకాశం ఇవ్వడం తనకు గర్వంగా ఉందన్నారు.స్వయంగా కార్మిక కుటుంభం నుండి వచ్చిన తనకు కార్మికుల కష్టసుఖాల గురించి అవగాహన ఉందన్నారు.రాష్ట్ర కార్మికుల పక్షాన ప్రత్యేక్షంగా పోరాటం చేయడానికి తాను శాయశక్తులా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన కార్మిక సోదరి,సోదరులకు హామీ ఇచ్చారు.తనను నమ్మి ఇంతటి గురుతర భాద్యతను తనకు అప్పగించిన జాతీయ అధ్యక్షులు స్వామినాథ్ జైస్వాల్, జాతీయ ప్రధాన కార్యదర్శి హౌసిలింద్ర ప్రసాద్ శర్మ, జాతీయ ఉపాధ్యక్షులు, తెలంగాణ,కర్ణాటక ఇంచార్జి ఎ.కె.చౌదరికి అదేవిధంగా రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.రాష్ట్రంలోని వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి ఆపద, అవసరం ఉంటె తన దృష్టికి తీసుకవస్తే తప్పకుండ న్యాయం జరిగేలా చర్యలు చేపడుతానని ఆయన భరోసా ఇచ్చారు. ఆయన ఎన్నికపట్ల సిరిసిల్ల రాజయ్య మాజీ యంపి, జాతీయ ఉపాధ్యక్షులు, ఎల్కచెను సాయి తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు,మన్నె శరణ్యా రెడ్డి మహిళా విభాగం అధ్యక్షులు,బంగారి పర్వతాలు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జర్నలిస్టు సంఘాల, యూనియన్ నాయకులు,వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు,జర్నలిస్టు సోదరులు, కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు ఆయనకు శుభకాంక్షలు తెలియజేయడం జరిగింది.

### కార్మికుల అభివృద్ధికి కృషి చేస్తా..





తెలంగాణ రాష్ట్రంలో 75శాతం ప్రజలు వివిధ రంగాలలో కార్మికులుగా ఉపాధి పొందుతున్నారు. కొందరు ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చి తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి పొందుతున్నారు. మరికొందరు తప్పని పరిస్థితిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ అత్యంత దుర్భర జీవితం గడుపుతూ దయనీయ స్థితిలో మగ్గుతున్నారు. అదే కాకుండా నిర్మాణ రంగంలో, వివిధ కంపెనీలలో, అత్యంత ప్రమాదకర రంగాలలో సైతం విధులు నిర్వహిస్తూ జీవనం గడుపుతున్నారు. ఇటువంటి అనేక రకాలైనటువంటి రంగాల కార్మికుల కోసం నా వంతుగా కృషి చేస్తూ కార్మికులకు సహకారం అందిస్తానని అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా రెండు లక్షల 50 వేలు ఎల్ ఓ సి మంజూరు చేయించారు






**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని నియోజకవర్గం లోని మల్హార్ రావు మండల%శీ% కొండ%శీ%పేట గ్రామానికి చెందిన తంగేడ ప్రకాష్ రావు %వా/హా% శ్రీనివాస్ రావు కి కిడ్నీ సమస్యతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రి లో చేరారు, వారు అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శీ% వీరికి 2లక్షల 50 వేల ఎల్ ఓ సి మంజూరు చేయించి న ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులకు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.రెండు లక్షల యాభై వేల రూపాయలు మంజూరు చేపించి వారికి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# మాజీ ప్రజా ప్రతినిధి కక్ష సాధింపు చర్యలా.?

- మొన్న కాప్రా సర్కిల్, నిన్న మల్కాజిగిరి సర్కిల్
- అక్రమ కట్టడాలు అయితే పుట్టలుగా ఉన్నాయి , ఈవే ఎందుకు ఎంచుకున్నారు.?
- మాజీ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధి, తాజా కాంగ్రెస్ నాయకుడి ప్రతీకారమా.?
- తన వెంట రాలేదన్న కోపంతో ప్రతీకారమేనా.?
- మీ వెంట తిరిగినప్పుడు అవినీతి అక్రమాలు కనిపించలేదా.? ఇప్పుడు చర్యలా.?







మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) రాజకీయం అంటే ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో మమేకమై ఉండటం కానీ ఇప్పటి కాలంలో రాజకీయమంటే కక్ష సాధింపు చర్యలుగా మారిపోయాయి. తమతో ఉంటే ఎంత అవినీతి అక్రమాలు చేసిన అప్పుడు సక్రమం లేకపోతే అక్రమంగా చూసే రోజులు వచ్చేసాయి. ఇక వివరాల్లోకి వస్తే నేరేడ్మెట్ మధురానగర్ లోని అక్రమ నిర్మాణాన్ని శుక్రవారం మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. అదనపు అంతస్తు నిర్మాణం అక్రమంగా తేల్చిన అధికారులు అక్రమ నిర్మాణాన్ని కూల్చడంలో పూర్తిగా సఫలమయ్యరు. మల్కాజిగిరి సర్కిల్ వ్యాప్తంగా కేవలం ఇది మాత్రమే అక్రమ కట్టడం అని అనుకుంటే మాత్రం మీరు పప్పులో కాలు వేసినట్లే ఇది కేవలం కక్ష సాధింపు చర్యలాగానే మనం పరిణంలోకి తీసుకోవచ్చు. అది కూడా ఓ మాజీ ప్రజా ప్రతినిధి కక్ష సాధించే మొన్న కాప్రా సర్కిల్ పరిధిలో కూల్చివేయించగా ప్రస్తుతం మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో కూల్చివేత జరిగింది ఈ రెండు అక్రమ నిర్మాణాలను గతంలో ఈ రెండు సర్కిల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు ఇంత పకడ్బందీగా కూల్చివేసి ఉండరేమో ఎందుకంటే ఏకంగా గ్యాస్ కట్టర్లతో కూల్చి వేయడం చర్చనీయాంశంగా మారింది. ఆ మాజీ ప్రజాప్రతినిధికి కోపం వస్తే ప్రతీకారం తీర్చుకోవాలి అనిపిస్తే ఎంత భయంకరంగా ఉంటుందో ఇప్పుడు ఒక్కొక్కరికి తెలసి వస్తుంది. ప్రతి అక్రమ నిర్మాణాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు ఇలానే కూల్చివేయాలి కదా మరి ఎందుకు ఇప్పటి వరకు ఇలా కూల్చలేదు అంటే అధికారులు సక్రమంగా విధి నిర్వహణ చేయడం లేదనేది అర్థం. మల్కాజిగిరి సర్కిల్ వ్యాప్తిగా అనేక అక్రమ కట్టడాలు ఉన్నాయి కానీ అధికారులు ముడుపులు ముట్టడంతో వాటి వైపు కన్నెత్తి కూడా చూడరని ఆరోపణలు ఉన్నాయి కానీ హఠాత్తుగా శుక్రవారం వందలలో ఒకదాన్ని అక్రమం అని గుర్తించి దాన్ని కూల్చి వేశారంటే దాని వెనక రాజకీయ కక్ష ఉందనే నిజం కనబడుతూనే ఉంది. నిజానికి ఈ కట్టడం ఎవరో రాజకీయ నాయకుడు సంబంధించింది కాదు కానీ ఈ అక్రమ కట్టడం వెనక స్థానిక కార్పొరేటర్ భర్త హస్తం ఉందని తెలిసిన కొందరు కావాలనే ఈ కట్టడాన్ని కూల్చివేసారని ఆరోపణలు జోరుగా ఉన్నాయి. గతంలో కూడా ఇలానే ఓ బిజెపి నాయకుడికి నిర్మాణాన్ని అక్రమంగా భావించిన మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేయడం జరిగింది. చాలా కాలం తర్వాత శుక్రవారం ఓ బీఆర్ఎస్ నాయకుడి హస్తం ఉంది అని భావించి దాన్ని కక్ష కట్టిమరి కులకోట్టి ఇచ్చారని బహిరంగంగానే కొందరు నాయకులు విమర్శిస్తున్నారు.

ఈ అక్రమ కట్టడాన్ని కూల్చివేయడమేనక ఒక కాంగ్రెస్ నాయకుడు హస్తము ఉందని బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. కానీ నిజానికి ఈ అక్రమ కట్టడం వెలసినప్పుడు అందరు నాయకులు ఒకే రాజకీయ పార్టీలో ఉండటం కారణంగా అప్పుడు అది సక్రమంగా కనిపించింది కానీ ఎప్పుడైతే పార్టీలు మారాయో ఇదే కట్టడం అక్రమంగా కనిపించింది ఆ నాయకుడికి. తాను చెప్పిన బాటలో నడవకపోయినా తాను చేసింది ఒప్పుకోకపోయినా ఏ నాయకుడికైనా ఇలాంటి గతే పడుతుంది అనే బెదిరింపు ధోరణి తో కొందరి రాజకీయ నాయకులు ఇలాంటి చిల్లర వేషాలకు పాల్పడుతున్నారని స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా మొత్తానికి మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రభుత్వ జీతాలు తీసుకుని పని కూడా చేస్తారు అనే ఆలోచనలో ప్రజలను తేవడంలో ఈ సంఘటనతో అధికారులు సఫలమయ్యారు. ఇలాంటి చర్యలు కెలవం కక్ష సాధింపు లాగానే కాకుండా ప్రభుత్వ భూములు రోడ్లన్నీ కబ్జా చేస్తున్న వారిపై కూడా తీసుకుంటే సమాజంలో ప్రభుత్వ అధికారులకు పట్ల ప్రజలకు ఒక మంచి అభిప్రాయం ఏర్పడుతుంది. కానీ కేవలం ఎవరో రాజకీయ నాయకులు చెప్పారు అనే ఉద్దేశంతో ఇలా సామాన్యులపై తమ ప్రభావం చూపటం పిరికిపంద చర్యలాగా ప్రజలు భావిస్తారు. ఏది ఏమైనా మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారులు ఇలానే అక్రమ కట్టడాలపై ఉక్కు పాదం మోపుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా రానున్న రోజుల్లో చూడాలని మల్కాజిగిరి ప్రజలు కోరుతున్నారు. చూద్దాం అధికారులలో ఏమైనా మార్పు వస్తుందో లేకపోతే మామూళ్లతోనే కాలం గడిపేసుకుంటూ పోతారేమో.

## నితిన్ గడ్కరీతో మంత్రి వెంకటరెడ్డి భేటీ

**న్యూఢిల్లీ :** కేంద్ర రోడ్డు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ తో తెలంగాణ రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన రహదారులు, కీలక ప్రాజెక్ట్‌ల గురించి ఆయనతో చర్చించారు. పలు రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా గుర్తించి అప్‌గ్రేడ్ చేయాల్సిందిగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గడ్కరీని కోరారు. ఇవన్నీ జిల్లా కేంద్రాలు, పారిశ్రామిక కారిడార్లు, పర్యాటక ప్రాంతాలు, తీర్థ స్థలాలను కలిపే రహదారులను ఆమోదం తెలిపారు. మొత్తం 780 కి.మీల పొడవైన 6 రహదారులను అప్‌గ్రేడ్ చేయాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 2,525 కిలో మీటర్ల రాష్ట్ర రహదారులను జాతీయరహదారులుగా మార్చినందుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పెంపుతో రాష్ట్రంలో జాతీయ రహదారులపొడవు 4.987 కిలోమీటర్లకు పెరిగింది...తెలంగాణకే మణిహారంగా నిలవనున్న రీజినల్ రింగ్‌లో దక్షిణ భాగానికి కూడా జాతీయ రహదారి హోదా గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వాలని గడ్కరీని మంత్రి వెంకట్‌రెడ్డి కోరారు. భారతమాల పథకం ఫేజ్-ఎ క్రింద నిర్మితమవుతున్న రీజినల్ రింగ్ రోడ్డు( ఉత్తర భాగం గ్రీన్ ఫీల్డ్ అలైన్ మెంట్ మంజూరయ్యింది.

దీనికి ప్రస్తుతం భూసేకరణ కొనసాగుతున్నది. నల్గొండనగర బైపాస్ రోడ్డు గురించి మరోసారి కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు మంత్రి వెంకట్‌రెడ్డి వివరించారు. సుమారు 15 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఈ బైపాస్ రోడ్డుకు సంబంధించి డీపీఆర్ ఇంతకు ముందే సమర్పించామన్న కోమటిరెడ్డి.... ఈ రోడ్డు నిర్మాణంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరినట్లు తెలిపారు. అలాగే పట్టణంలో రోడ్డు విస్తరణ చేపట్టి స్ట్రీట్ లైట్లు, రోడ్డుకు ఇరువైపులా డ్రైన్ల నిర్మించాలని కోరినట్లు మంత్రి వెంకట్‌రెడ్డి తెలిపారు.

సుమారు 3 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ చేపట్టాల్సి ఉంటుందన్నారు.నల్గొండ జిల్లాలో ట్రాన్స్ పోర్ట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ కోసం విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారి పక్కనే 25 ఎకరాలను గుర్తించడం జరిగిందని వెంకట్‌రెడ్డి గడ్కరీకి వివరించారు. ఈ ట్రాన్స్ పోర్ట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు కోసం 65 కోట్లను వన్ టైం గ్రాంట్ క్రింద మంజూరీ చేయాలని కోరారు. దీని ద్వారా నల్గొండ జిల్లాతోపాటు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతకు ట్రాన్స్ పోర్ట్ ఫీల్డ్ లో మెరుగైన ఉపాధి దొరుకుతుందని మంత్రి వెంకట్‌రెడ్డి గడ్కరీకి వివరించారు. అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరిలో నిర్మించ తలపెట్టిన మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణం, స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు గురించి క్రీడల శాఖ మంత్రికి డీపీఆర్ ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. ఈ స్టేడియం నిర్మాణానికి ఖేలో ఇండియా పథకంలో భాగంగా 33.5 కోట్ల నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరామన్నారు.

**బీఆర్ఎస్ తీరు వల్లే జాప్యం** కేంద్రంతో బీఆర్ఎస్( ఃఖీూ) ప్రభుత్వం పెట్టుకున్న కీచులాట వల్ల రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. రెండు ప్రభుత్వాల మధ్య గ్యాప్ రావడంతో అభివృద్ధి ఆగిపోయిందన్నారు.

ఎన్నో పనులు నిలిచిపోయాయని గుర్తు చేశారు. రీజనల్ రింగ్ రోడ్డు ప్రకటించినా... ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు. హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై ఆర్వోబీల నిర్మాణం కోసం 300 కోట్లు విడుదల చేస్తున్నట్లు గడ్కరీ తెలిపారని మంత్రి వెంకట్‌రెడ్డి వివరించారు. హైదరాబాద్‌లో కీలకమైన ఉప్పల్- ఘట్‌కేసర్ మార్గంలో పైవంతెన పనులను గత ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేసిందని మండిపడ్డారు. తెలంగాణకు అన్ని విధాల సహకరిస్తామని గడ్కరీ చెప్పారన్న ఆయన... కీలకమైన రాష్ట్ర రహదారులన్నీ జాతీయ రహదారులుగా మారుస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు.

## విజయ్ పొలిటికల్ ఎంట్రీ

**చెన్నై :** తమిళనాట సినీ చరిష్మాతో ఇక్కడ ఇప్పటికే అనేక మంది రాజకీయాల్లోకి వచ్చి కొందరు సక్సెస్ కూడా అయ్యారు. ఇప్పుడు తమిళనాట మాస్ ఫాలోయింగ్ ఉన్న దళపతి గా అభిమానులు ఆరాధించే విజయ్ పొలిటికల్ ఎంట్రీకి సిద్ధమయ్యారు. సొంతంగా పార్టీ ఏర్పాటు చేస్తున్నారు. ఈ విషయాన్ని నటుడు విజయ్ ట్విట్టర్ వేదికగా ప్రకటించారు.తమిళనాట ఉన్నన్ని పార్టీలు, గ్రూపులు దేశంలో మరెక్కడా ఉండవు. ఇప్పటికే వందకు పైగా రాజకీయ పార్టీలు ఉన్నాయి. తాజాగా తమిళ ఇండస్ట్రీలో మాస్ ఫాలోయింగ్ ఉన్న దళపతి విజయ్ కొత్త రాజకీయ పార్టీని స్థాపించడానికి సిద్ధమయ్యారు. అందుకు సబంధించి ఇప్పటికే గ్రౌండ్ వర్క్ కూడా సిద్ధం చేసుకున్నారు. విజయ్ అభిమానులు ఎప్పటి నుంచి విజయ్ మక్కల్ ఇయక్కమ్ పేరుతో ఒక అభిమాన సంఘాన్ని నడుపుతున్నారు. విజయ్ మక్కల్ ఇయక్కమ్ తరపున సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అలాగే రెండేళ్ల క్రితమే స్థానిక సంస్థలు ఎన్నికల్లో విజయ్ మక్కల్ ఇయక్కమ్ తరపున పోటీ చేసిన విజయ్ అభిమానులు 261 స్థానాలకు పోటీ పడగా 169 చోట్ల గెలుపొందారు.నటుడు విజయ్ పొలిటికల్ ఎంట్రీ ఇస్తారని ఎప్పటి నుంచో చర్చ జరుగుతోంది. స్థానిక సంస్థల ఫలితాల తర్వాత కాస్త క్లారిటీ వచ్చింది. పొలిటికల్ ఎంట్రీకి ముందు జనం నుంచి స్పందన ఎలా ఉంటుందో తెలుసుకునేందుకే ఆ ఎన్నికల్లో విజయ్ పోటీ చేయించారని అప్పట్లో టాక్. ఎట్టకేలకు విజయ్ తన పొలిటికల్ ఎంట్రీపై క్లారిటీ ఇచ్చేసారు. తాను రాజకీయాల్లోకి రావడానికి కారణాలు, పార్టీ పెరు కూడా ప్రకటించేశారు. ట్విట్టర్ వేదికగా అభిమానులకు రెండు పేజీల లేఖను విడుదల చేశారు. తాను స్థాపించబోయే పార్టీ పేరు తమిళగ వెట్రి కళగం గా పార్టీ పేరు ఉంటుందని ఆ లేఖలో పేర్కొన్నారు.పార్టీ జెండా.. అజెండా తాలూకు పూర్తి విషయాలను త్వరలోనే ప్రకటిస్తానని తెలిపారు. ప్రస్తుత పాలనలో అవినీతి పెరిగిపోయిందని అందుకే తాను రాజకీయాల్లోకి రావాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. తాను ఇంతటి స్థాయికి రావడానికి కారణమైన అభిమానులకు ముందుగా ఈ విషయాన్ని తెలియజేయాలని అనుకున్నానని ఆ లేఖలో పేర్కొన్నారు. త్వరలో లోక్ సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ఎన్నికలే టార్గెట్ గా విజయ్ పార్టీ ఏర్పాటు చేయనున్నారని అందరూ భావించారు.అయితే ఈ విషయంలో క్లారిటీ ఇచ్చారు విజయ్. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలే తమ తొలి టార్గెట్ అంటూ స్పష్టం చేశారు. అందుకోసం ఇప్పటి నుంచే సంస్థాగతంగా సిద్ధమవ్వాలని అందుకోసం త్వరలోనే కార్యాచరణ ఉంటుందన్నారు విజయ్. మొత్తానికి విజయ్ రాజకీయ ప్రకటనతో ఫలితం ఎలా ఉండబోతోంది.. ఎవరికి లాభం.. ఎవరికి నష్టం అన్నది తమిళనాట చర్చ జరుగుతోంది.

## ఢిల్లీలో షర్మిల దీక్ష

**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి ప్రత్యేక హోదా హెడ్‌లైన్స్‌లో ఉంటోంది. ఇప్పుడు ప్రత్యేక హోదా వాదాన్ని ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ షర్మిల ఎత్తుకున్నారు. ఆమె బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి దీనిపై గళమెత్తుతున్నారు. అధికార ప్రతిపక్షం- వైఎస్ఆర్‌సీపీ, టీడీపీ ఈ విషయంలో ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నిస్తున్నారు. బీజేపీతో కుమ్మక్కైన ఈ రెండు పార్టీలు రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శిస్తూ వస్తున్నారు. ఇప్పుడు ప్రత్యేక హోదా ఉద్యమాన్ని తీవ్ర స్థాయికి తీసుకెళ్లేందుకు షర్మిల సిద్ధమయ్యారు. ఢిల్లీ వేదికగా రాష్ట్ర ఆకాంక్షను వినిపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. సాయంత్రం ఢిల్లీలోని ఏపీ భవన్ వద్ద దీక్ష చేపట్టనున్నారు. ఈ దీక్షలు కాంగ్రెస్ సీనియర్ నేతలు హాజరయ్యారు. ప్రత్యేకహోదా ఉద్యమాన్ని భుజానికి ఎత్తుకున్న షర్మిల.... పార్టీల మద్ధతు కూడగడుతున్నారు. వివిధ పార్టీల నాయకలతో మంతనాలు జరుపుతున్నారు. వారితో సమావేశమై తమ డిమాండ్ నెరవేరేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు సహకరించాలని కోరుతున్నారు. షర్మిల ఈ ఉదయం ఎన్సీపీ అధినేత శరద్ పవార్‌తో సమావేశమయ్యారు. కేంద్రం ప్రభుత్వం ఏపీకి చేస్తున్న అన్యాయాన్ని వివరించారు. విభజన హామీలు నెరవేర్చకుండా దాటవేత ధోరణితో ఉందని తెలిపారు. దీనిపై పోరాడేందుకు సిద్ధమయ్యామని సహకరించాలని విజ్ఞప్తి చేశారు.శరద్ పవార్‌తో సమావేశం అనంతరం డీఎంకే ఎంపీ తిరుచి శివతో సమావేశమయ్యారు షర్మిల. ఏపీలో ఉన్న పరిస్థితులు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నాయని కేంద్రంపై చేస్తున్న పోరాటంలో మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. వాళ్లతోనే కాకుండా సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరితో సమావేశం అయ్యారు.

## పదేళ్లలో ఉహాకందని అభివృద్ధి సాధించాం

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రావణి
- జగిత్యాలలో "గావ్ చలో బస్తీ చలో" కార్యక్రమం

**జగిత్యాల :** బీజేపీ నేతృత్వంలోని ప్రధాని మోడీ నాయకత్వంలో గత పదేళ్లలో దేశం ఉహాకందని అభివృద్ధి సాధించిందని జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి అన్నారు. "గావ్ చలో బస్తీ చలో" అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జగిత్యాల పట్టణ ప్రవాసి ఈ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్. భోగ శ్రావణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా భోగ శ్రావణి మాట్లాడుతూ."గావ్ చలో బస్తీ చలో" అభ్యన్ కార్యక్రమంలో భాగంగా ఈ ప్రవాసి కార్యకర్తలు ప్రతి వార్డ్ లో ప్రతి వీధికి వెళ్లాల్సి ఉంటుందన్నారు. వార్డ్ స్థితిగతులను పరిశీలించి అ వార్డ్ లో బూత్ కమిటీలను అధ్యయనం చేసి అక్కడ ఉన్నటువంటి వివిధ సంఘాల నేతలను, కవులు, కళాకారులు, క్రీడాకారులను కలిసి కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి , సంక్షేమ పథకాల గురించి వివరించి ఆ వార్డ్ లోని సమస్యల గురించి చర్చలు జరపాలని కార్యకర్తలకుశ్రావణి సూచించారు. బీజేపీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోవు లోక్ సభ ఎన్నికల్లో ప్రజల మద్దతు కూడగొట్టి యావత్ దేశ ప్రజలను విశ్వాసాన్ని చురగొనాలని శ్రావణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, సిరికొండ రాజన్న,రంగు గోపాల్, కన్వీనర్ గాదాసు రాజేందర్, కో కన్వీనర్ బడే శంకరన్న, పవన్ సింగ్, బైరి రాజేందర్, మామిడాల రాజగోపాల్, మర్రిపల్లి సాగర్ మమత, లక్ష్మి, పుష్ప, మధురిమ బూత్ అధ్యక్షులు , బిజెపి నాయకులు, కార్యకర్తలు, పట్టణ పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన లేమితో పెరుగుతున్న కాలుష్యం

- ప్రపంచ చిత్తడి నేలల పరిరక్షన దినోత్సవంలో పాల్గోన్న మంత్రి

**హైదరాబాద్** ప్రభుత్వ కృషికి ప్రజల భాగస్వామ్యం తోడైతేనే పర్యావరణ సమతుల్యత సాధ్యపడుతుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా నెక్నంపూర్ సరస్సు వద్ద నిర్వహించిన 'చిత్తడి నేలల పరిరక్షణ దినోత్సవం వేడుకలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటడంతో పాటు, చిత్తడి నేలలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ఎగ్జిబిషన్ స్టాళ్ళను మంత్రి పరిశీలించారు. విద్యార్థులను ఆసక్తిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మంత్రితో చేయి కలిపేందుకు ఉత్సాహం చూపారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ, చిత్తడి నేలల సంరక్షణకు అనుసరించాల్సిన విధానాల పై మంత్రి సురేఖ మాట్లాడారు. పూర్వకాలంలో కాలుష్యం ఉండేది కాదని, జనాభా పెరుగుతున్న కొద్దీ ప్రజలు అవగాహన లేమితో బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తుంటంతో కాలుష్యం పెరుగుతున్నదన్నారు. నాడు రసాయనాల ప్రభావంలేని ఆహారాన్ని తిన్నవారు వయస్సు మీద పడినా ఆరోగ్యంగా ఉంటే, నేడు 30 ఏళ్ళు దాటితే చాలు బిపి, షుగర్, కాళ్ళ నొప్పులంటూ అనారోగ్యంబారిన పడుతున్నారని అన్నారు. ప్రజలు తమ ఇల్లు పరిశుభ్రంగా ఉంటే చాలనే దృక్పథంతో సామాజిక బాధ్యతను విస్మరిస్తూ పరిసరాలను అపరిశుభ్రంగా మారుస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. బాధ్యతారాహిత్యమైన ప్రవర్తనతో పరిసరాలు అపరిశుభ్రమై, పీల్చే గాలి, తినే తిండి, తాగే నీరు కలుషితమవుతున్నాయని అన్నారు. ప్లాస్టిక్ మానవాళి పట్ల శాపంగా మారిందని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల స్థానంలో పేపర్ బ్యాగులను వాడాలని ప్రజలకు మంత్రి పిలుపునిచ్చారు.మనం ఏదైనా కార్యాన్ని అంతఃకరణ శుద్ధితో ఆచరించినప్పుడే, ఇతరులకు చెప్తే ఆచరిస్తారని చెప్తూ ఆధ్యాత్మిక గురువు రామకృష్ణ పరమహంస జీవితంలోని ఒక ఘట్టాన్ని ప్రస్తావించారు. పాఠశాలల ఉపాధ్యాయులు, యాజమాన్యాలు పర్యావరణ పరిరక్షణ దిశగా విద్యార్థులను ప్రోత్సాహించాలని సూచించారు. పర్యావరణ పరిక్షణలో కీలకమైన చిత్తడి నేలలను కలుషితాల బారి నుంచి రక్షించినప్పుడే మానవ మనుగడకు, ఇతర జీవరాశుల మనుగడకు అనుకూల వాతావరణం నెలకొని ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. రామ్ సర్ ఒప్పందం లో పేర్కొన్న ప్రమాణాలకు అనుగుణంగా భారతదేశంలో 74 వెట్ ల్యాండ్ స్పాట్స్ ఉండగా, తెలంగాణ ప్రస్తుతానికి అమీన్ పూర్ లో ఒక వెట్ ల్యాండ్ స్పాట్ ను గుర్తించినట్లు మంత్రి తెలిపారు. టూరిస్టులు సేదతీరడానికి వెట్ ల్యాండ్ స్పాట్స్ చాలా ఆహ్లాదకరంగా ఉంటాయని, వీటిని టూరిస్ట్ డెస్టినేషన్ లుగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. ప్రభుత్వ కార్యాచరణకు తోడు ప్రజల సహకారం తోడైతే చిత్తడి నేలల పరిరక్షణ మహాకార్యం విజయవంతమవుతుందని పిలుపునిచ్చారు. చిత్తడి నేలల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, తెలంగాణ స్టేట్ బయోడైవర్సిటీ బోర్డ్ సెక్రటరీ కాళిచరణ్ ఎస్ ఖర్తడే, ఎం. సునీల, శిల్పా శర్మ తదితర అధికారులు పాల్గొన్నారు.

## క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

- ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్
- జాతీయ స్థాయి లో ఉత్తమ ప్రతిభ చాటిన స్కేటింగ్ క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే




**జగిత్యాల** క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణానికి చెందిన అద్వైత్, అభినవ్ సాయి, ప్రీతం స్పీడ్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన జాతీయ స్థాయి స్పీడ్ స్కేటింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మరియు బ్రాంజ్ మెడల్ సాధించి ,ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలువగా ఎమ్మెల్యే క్రీడాకారులను సత్కరించి, అభినందించారు. ఆరోగ్యమే మహా భాగ్యం అని,విద్యార్థులకు విద్య ఎంత ముఖ్యమో క్రీడలు శారీరక దృఢత్వానికి అంతే ముఖ్యమని అన్నారు..పిల్లలు క్రీడల్లో రాణించడానికి తల్లి దండ్రులు,ఉపాధ్యాయుల పాత్ర కీలకం అన్నారు.నేటి సాంకేతిక, సోషల్ మీడియా లతో పిల్లలో క్రీడా స్ఫూర్తి తగ్గిందన్నారు.

మంచి ఆరోగ్యం మంచి అలవాట్లకు క్రీడలు ఎంతో అవసరం అని ,గ్రామీణ,చిన్న పట్టణాల స్థాయి నుండి క్రీడా కారులు ఎదగాలన్నారు. క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తామని,క్రీడాకారుల కోసం అన్ని మౌలిక సదుపాయాల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తామన్నారు. స్కేటింగ్ కోసం ట్రాక్ ఏర్పాటుకు నిదులు మంజూరు చేస్తా అని తెలిపారు. పిల్లలు క్రీడల్లో రాణించడానికి తల్లి దండ్రులు,ఉపాధ్యాయుల పాత్ర కీలకం అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు దావ సురేష్ ,మతులపురం శేఖర్,వంశీ బాబు,రవి శంకర్,శరత్ రావు,నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కాళహస్తికి విదేశీ భక్తులు

శ్రీకాళహస్తీశ్వర స్వామిని విదేశీ భక్తులు దర్శించుకున్నారు.విదేశీకి చెందిన భక్తులు శ్రీకాళహస్తికి రాగా.. వాళ్లందరికీ ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. శ్రీకాళహస్తి దేవస్థాన శిల్ప సౌందర్యానికి విదేశీ భక్తులు మంత్రముగ్ధులయ్యారు.ప్రత్యేక దర్శన అనంతరం వేద పండితులచే ఆశీర్వాదం ఇప్పించారు. ప్రతి ఒక్కరికి కండువా కప్పి తీర్థ ప్రసాదాలు అందజేశారు. హిందుత్వంలో ఉన్న సంప్రదాయానికి ఆకర్షితులై తామందరం భారత దేశంలో వివిధ దేవాలయాలు సందర్శిస్తున్నామని ఆ విదేశీ భక్తులు తెలిపారు.

## తమిళంలో అడుగు పెట్టిన
# నీహారిక




మెగా ఫ్యామిలీ నుంచి హీరోయిన్ గా వచ్చిన ఒకే ఒక్క నటి నిహారిక కొణిదెల. ఇటీవలే నిహారిక తన భర్త చైతన్యతో విడాకులు తీసుకుంది. విడాకుల తర్వాత నిహారికా చాలా యాక్టవ్ అయ్యింది. సోషల్ మీడియాలో ఈ అమ్మడు రెగ్యులర్ ఫోటోలు షేర్ చేస్తూ.. అభిమానులకు టచ్ లోనే ఉంటుంది. అయితే హీరోయిన్ గా నిహారిక ఎక్కువ సినిమాల్లో నటించలేదు. ఆమె తిరిగి సినిమాల్లో హీరోయిన్ గా నటించాలని మెగా ఫ్యాన్స్ ఎప్పటినుంచో కోరుకుంటున్నారు. ఎట్టకేలకు ఇప్పుడు నిహారిక సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇస్తుంది. దాదాపు ఐదేళ్ల తర్వాత నిహారిక సినిమాలో నటించనుంది. నిహారిక 2016లో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. 'ఒక మనసు' సినిమాతో హీరోయిన్ గా మారింది నిహారిక. ఈ సినిమాలో నాగ శౌర్య హీరోగా నటించాడు. అయితే ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. ఆతర్వాత ఒకటి రెండు సినిమాల్లో నటించింది. మెల్లగా సినిమాలకు దూరమైన ఈ చిన్నది యూట్యూబ్ వీడియోలు చేస్తూ బిజీ అయ్యింది. ఆ తర్వాత నిర్మాణరంగం వైపు అడుగులేసింది. ఇన్నాళ్లకు మళ్లీ నటనతో ఆకట్టుకోవడానికి రెడీ అవుతుంది నిహారిక. తమిళంలో నిహారిక కొత్త సినిమా రెడీ అవుతోంది. ఈ చిత్రానికి 'మద్రాస్కరణ్' అనే టైటిల్ ను ఖరారు చేశారు. మలయాళ నటుడు షేన్ నిగమ్‌తో కలిసి నిహారిక స్క్రీన్‌ను పంచుకుంటుంది. షేన్‌కి ఇదే తొలి తమిళ సినిమా. నిహారికకు ఇది రెండో తమిళ చిత్రం. గతంలో నిహారిక 'ఒరు నల్ల బల్ పాతు సోల్రన్' అనే తమిళ సినిమాలో నటించింది. తాజాగా ఈ సినిమా నుంచి నిహారిక పోస్టర్ ను రిలీజ్ చేశారు.

## నటి పూనమ్ పాండే
# హఠాన్మరణం

### - గర్భాశయ క్యాన్సర్‌తో మరణించినట్లు వెల్లడి



బాలీవుడ్ మోడల్, హీరోయిన్ పూనమ్‌పాండే శుక్రవారం హఠాన్మరణం చెందారు. కొన్నాళ్లుగా గర్భాశయ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆమె ఉదయం తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆమె సిబ్బంది సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. పూనమ్ మరణించే సమయానికి క్యాన్సర్ ఫైనల్ స్టేజ్‌లో ఉందని, ఉత్తర ప్రదేశలోని తన స్వగృహంలోనే ఆమె కన్ను మూసిందని మేనేజర్ పారుల్ వెల్లడించారు. ఇంటర్ చదువుతుండగా మోడలింగ్‌లోకి వచ్చిన పూనమ్ నషా చిత్రంతో బాలీవుడ్‌కి హీరోయినగా ఎంట్రీ ఇచ్చింది. అర్ధ నగ్న ఫొటోలతో కుర్రకారుకి నిద్ర లేకుండా చేసేది. అందాల ప్రదర్శనే ఆమెను అనేక వివాదాల్లోకి లాగింది. విమర్శలకు గురి చేసింది. హీరోయినగా కంటే ఆమె వివాదాలతోనే ఎక్కువ పాపులారిటీ సంపాదించింది. గర్భాశయ క్యాన్సర్‌తో పూనమ్ మృతి చెందిందనట్లు పూనమ్ పాండే రియల్ అనే ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వార్త విన్న పూనమ్ అభిమానులు షాక్‌కు గురవుతున్నారు. 'ఈ ఉదయం మాకు చాలా కఠినమైనది. గర్భాశయ క్యాన్సర్‌తో పూనమ్ పాండే మరణించారని తెలియజేయడానికి చాలా బాధపడుతున్నాను. ఈ దుఃఖ సమయంలో ఆమెను గుర్తుచేసుకోవాల్సి ఉంది' అని ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పేర్కొన్నారు. కాన్పూర్‌లో జన్మించిన పూనమ్ పాండే మోడల్‌గా కెరీర్ ప్రారంభించింది. తొలుత ఓ షార్ట్ ఫిల్మ్‌లో నటించి 2013లో 'నషాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టి తొలి చిత్రంతోనే హాట్‌బ్యూటీగా గుర్తింపు తెచ్చుకుంది. హిందీతోపాటు కన్నడ, తెలుగు, బోజ్‌పురి భాషల్లో నటించింది. తెలుగులో మాలిని అండ్ కో చిత్రంలో నటించింది. ఆమె నటించిన చివరి చిత్రం ద జర్నీ ఆఫ్ కర్మ. అయితే సినిమాల కన్నా ఆమె వివాదస్పద వ్యాఖ్యలతోనే ఫేమస్ అయింది. సెమీ న్యూడ్ ఫొటోలతో సోషల్ మీడియాను హీటెక్కించేది. అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠ రోజున జై శ్రీరామ్ అంటూ ఇనస్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది పూనమ్. ఇంటిపై హనుమాన జెండా ఎగురవేసింది. తులసి మొక్క ముందు దీపారాధన చేసిన ఫొటోలను షేర్ చేసింది. అయితే ఆ ఫోటోలో ఆమె కనిపించలేదు. ఆ తదుపరి మూడు రోజుల క్రితం ఓ క్రూజ్ షిప్‌లో తన సిబ్బందితో ప్రయాణిస్తున్న వీడియో షేర్ చేసింది. ఆ వీడియోలో చాలా ఆరోగ్యంగా ఉన్నట్లు కనిపించింది. 2011 వరల్డ్ కప్ సమయంలో ఇండియా గెలిస్తే నగ్న ప్రదర్శన చేస్తానని ఓ వీడియో ద్వారా తెలిపి జనాలకు షాక్ ఇచ్చింది పూనమ్. బీసీసీఐ అందుకు అంగీకరించకపోవడంతో పాటు ఆమెపై మండిపడటంతో వెనకడుగు వేసింది. 2020లో సామ్ బాంబేని పెళ్లి చేసుకుంది. కొన్ని రోజులకే ఇద్దరి మధ్య వివాదాలు తలెత్తాయి. శారీరక, మానసిక వేధింపులకు గురి చేస్తున్నాడని ఓ సందర్భంలో ఆరోపించింది. హనీమూన్ కోసం గోవా వెళ్లిన సంద ర్భంలో ఇద్దరి మధ్య మరోసారి గొడవ జరగడంతో గోవా పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనపై దాడికి దిగాడని ఫిర్యాదులో పేర్కొంది. తర్వాత ఆమె సామ్‌కు విడాకులిచ్చింది. అప్పటి నుంచి పూనమ్ ఒంటరిగానే ఉంటోంది. 2014లో తన వ్యక్తిగత వెబ్‌సైట్‌లో అసభ్యకర వీడియోలు పోస్ట్ చేసినందుకు గానూ అనేక విమర్శలు ఎదుర్కొంది. 2019లో పూనమ్ బోల్డ్ కంటెంట్, హాట్ ఫొటోలు, వీడియోలతో ఓ యాప్ డెవలప్ చేయించింది. దానిని లాంచ్ చేయడానికి ప్రయత్నించగా అది పాలసీలకు వ్యతిరేకంగా ఉందని గూగుల్ ప్లే స్టోర్‌లో తిరస్కరించింది. ఆ యాప్‌ను కొంతకాలం తన పర్సనల్ వెబ్‌సైట్‌లో ఉంచింది. తర్వాత ఆ సైట్ నుంచి కూడా ఆ కంటెంట్‌ను తొలగించారు. లాక్ డౌన్ సమయంలో కొవిడ్ నిబంధనలను ఉల్లంఘించినందు కు ముంబై పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. కరోనా- లాక్ డౌన్ లో వీధుల్లో తిరగడానికి అనుమతి లేని సమయంలో నిబంధనలు లెక్క చేయకుండా భర్తతో కలిసి వీధుల్లో విహరిస్తుండగా పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. అంతేకాదు సోషల్ మీడియా నుంచి కూడా ఆమెకు విమర్శలు ఎదురయ్యాయి.


## బలగం తరవాత
# మరో గ్రామీణ నేపథ్యం

### - ప్రజలకు దగ్గరగా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్

యువ నటుడు సుహాస్ ఇంతకు ముందు 'కలర్ ఫోటో' సినిమాతో వచ్చీరాగానే జాతీయ అవార్డు గెలుచుకుంది. తరువాత 'రైటర్ పద్మభూషణ్' అనే సినిమాలో కూడా కథానాయకుడిగా చేసాడు, ఆ సినిమాకి మిశ్రమ స్పందన వచ్చింది, కానీ నిర్మాతకి డబ్బులు వచ్చాయి అన్నారు. ఇప్పుడు అదే సుహాస్ 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఇంతకు ముందు అతని రెండు సినిమాలకి ఇద్దరు కొత్త దర్శకులు పరిచయం అయితే, ఈ సినిమాతో దుష్యంత్ అనే ఇంకో దర్శకుడు పరిచయం అయ్యాడు. ఈ సినిమాకి గీత ఆర్ట్స్ లాంటి పెద్ద సంస్థ వెనకాల నిలుచుంది. ధీరజ్ మొగిలినేని ఈ సినిమాకి నిర్మాత. ప్రముఖ నిర్మాత గీత ఆర్ట్స్ బన్నీ వాస్, దర్శక నిర్మాత వెంకటేష్ మహాలు ఈ సినిమాకి సమర్పకులుగా వున్నారు. ఈ సినిమా కథా నేపథ్యం దర్శకుడు దుశ్యంత్ తన స్వీయ అనుభవాలు, అలాగే తన ఊర్లో జరిగిన కొన్ని నిజ సంఘటనల ఆధారంగా తీశానని విడుదలకి ముందు చెప్పారు. నటి శరణ్య ఇందులో ఇంకో ప్రధాన పాత్ర పోషించింది. ఈ కథ ఒక పీరియడ్ డ్రామా అంటే 2007 ప్రాంతంలో అంబాజిపేట అనే గ్రామంలో జరిగినది. ఆ ఊర్లో పెద్ద మనిషిగా వున్న వెంకట్ (నితిన్ ప్రసన్న), అదే వూర్లో చాలామందికి అప్పులు ఇచ్చి వడ్డీలు వసూలు చేసుకుంటూ ఉంటాడు. ఆలా వూర్లో చాలామందిని తన గుప్పిట్లో పెట్టుకుంటాడు. అతని దగ్గర డబ్బులు తీసుకున్న ఆ ఊరి గ్రామస్థులు కొందరు అతను అసలు డబ్బులు ఎప్పుడు కట్టమంటాడా అని అతనికి భయపడుతూ బతుకుతూ ఉంటారు. అదే గ్రామంలో మల్లి (సుహాస్) తన కులవృత్తిని చేసుకుంటూనే మ్యారేజి బ్యాండులో పని చేస్తుంటాడు. అతను అక్క పద్మ (శరణ్య) కవలలు, పద్మ చదువుకున్నది, అందుకని అదే ఊర్లో వున్న స్కూల్ లో ఉపాధ్యాయురాలిగా పని చేస్తుంటుంది. పద్మకు వుద్యోగం ఇప్పించింది వెంకట్ అని, అతనికి పద్మకి మధ్య ఏదో సంబంధం ఉందని ఊరంతా పుకార్లు నడుస్తుంటాయి. ఇదిలా ఉండగా మల్లి, వెంకట్ చెల్లి లక్ష్మి (శివానీ) ని ప్రేమిస్తాడు, ఆమెకి కూడా మల్లి అంటే ఇష్టం. మల్లి, పద్మ ల పుట్టినరోజు నాడు ఒక సంఘటన జరుగుతుంది, అది ఇంకో సంఘటనకి దారితీస్తుంది. ఇక ఇక్కడ నుండి కథ మొదలవుతుంది. ఆరోజు ఏమైంది, డబ్బు, పరపతి, అధికులం అనుకున్న వెంకట్ ఏమి చేసాడు, అతను చేసిన పనికి మల్లి, పద్మలు ఎలా ప్రతిస్పందించారు, లక్ష్మి, మల్లిల ప్రేమ సఫలం అయిందా, చివరకి ఈ సంఘటనలు అన్నీ ఎటు దారితీసాయి అనేది సినిమా కథ. ఈమధ్య కాలంలో 'బలగం' తరువాత సహజసిద్ధమైన కథతో, సన్నివేశాలతో, తెరమీద నటులు కాకుండా ఆయా పాత్రలు మాత్రమే కనపడే సినిమా ఏదైనా వచ్చింది అంటే అది ఈ 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' మాత్రమే అని చెప్పొచ్చు. దర్శకుడు దుష్యంత్ ఒక చిన్న సంఘటన ఆధారంగా రాసుకున్న కథ వెండితెర మీద అంతే సహజంగా చూపించడంలో సఫలం అయ్యాడు. ఈ సినిమాతో పరిశ్రమకి ఇంకో కొత్త యువ దర్శకుడు పరిచయం అయ్యాడు అనే చెప్పాలి. సమాజంలో అధికులం, డబ్బు, పరపతి, అహంకారంతో విర్రవీగే ఊరి పెద్దమనిషిగా చెలామణి అయ్యే అతనిని బయపడి బతుకుతున్న ఆ ఊరి ప్రజలు, ఓపిక నశించిపోయి ఎదురుతిరిగే కొంతమంది యువకులు, ఇలాంటి కథలు ఎన్నో గ్రామాల్లో జరిగాయి. విన్నాం కూడా. ఈ 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' కథ కూడా అటువంటిదే, కొత్తదేమీ కాదు, కానీ దర్శకుడు ఈ కథని చాలా సహజంగా కొత్తగా చూపించాడు. ఇది ఒక ప్రేమ కథ అనుకుంటే పొరపాటే, ఒక యువతి తన ఆత్మభిమానం కోసం పోరాటం చేసే కథ. దర్శకుడు ప్రతీ సన్నివేశాన్నీ ఎక్కడ నాన్చకుండా చాలా చక్కగా సహజంగా చూపించాడు. ముఖ్యంగా రెండో సగంలో భావోద్వేగాలు చాలా ఎక్కువగా ఉంటాయి, ప్రేక్షకుల హృదయాల్ని కట్టి పడేస్తాయి. ఇక ఈ సినిమాకి సంగీతం ఇచ్చిన శేఖర్ చంద్ర చాలా అద్భుతమైన నేపథ్య సంగీతం సమకూర్చాడు అనే చెప్పాలి. కొన్ని సన్నివేశాలకి ప్రేక్షకులు చప్పట్లు కొట్టారంటే దానికి ఒక ప్రధాన కారణం శేఖర్ చంద్ర ఇచ్చిన సంగీతం అనే చెప్పాలి. పాటలు, నేపధ్య సంగీతం రెండూ బాగుంటాయి. అలాగే ఛాయాగ్రహణం ఈ సినిమా కథకి అనుగుణంగా ఉంటుంది, ఆ వూరు, ప్రజలు, సన్నివేశాలు సహజంగా కనపడటానికి ఛాయాగ్రహణం ఎంతో ఉపయోగపడింది. పద్మకి రాసిన మాటలు హత్తుకుంటాయి, ఆలోచింపచేస్తాయి. గ్రామీణ వాతావరణంలో వచ్చిన సినిమాలు వున్నా, ఒక మహిళా పాత్రని ఇంత బలంగా చూపించడం ఈమధ్య కాలంలో ఈ సినిమాలోనే చూపించాడు దర్శకుడు. పతాక సన్నివేశాలు కూడా వైవిధ్యంగా ఉంటాయి, ఒకరికొకరు చంపుకోవటం కాదు పరిష్కారం, మనం చంపితే హంతకుడు అంటారు అనే మాటతో బాగా చూపించాడు. 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' సినిమా ఎంతో సహజ సిద్ధంగా, ఎక్కడో ఇలా జరిగే ఉంటుంది అని అనుకునే సంఘటనలతో రాసిన కథ. దర్శకుడు దుష్యంత్ కి పూర్తి మార్కులు, అలాగే నటీనటులు అందరూ ఎంతో సహజంగా నటిస్తూ, ప్రతి సన్నివేశాన్ని ఆకట్టుకునేట్టు చేశారు. ముఖ్యంగా శరణ్య పాత్రకి ఈలలు చెప్పట్లు, సుహాస్ మరో అద్భుతమైన పాత్ర పోషించాడు. మన చుట్టుపక్కల జరిగే సంఘటనలతో మన తెలుగు కథని, భావోద్వేగమైన సన్నివేశాలతో ఎలా ప్రేక్షకుల మెప్పు పొందాలో చూపించిన సినిమా ఇది.




# ఆర్కె నాయుడు ద 100






మొగలిరేకులు సీరియల్‌లో ఆర్కే నాయుడుగా బుల్లితెర ప్రేక్షకులకు అలరించిన టాలీవుడ్ నటుడు ఆర్కే సాగర్. 'సిద్దార్థ' అనే సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చి, ప్రభాస్ 'మిస్టర్ ఫర్‌ఫెక్ట్', 'షాదీ ముబారక్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక చాలా గ్యాప్ తర్వాత ఆర్కే సాగర్ నటిస్తున్న తాజా చిత్రం 'ద 100' . ఈ సినిమాకు రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. గతంలో దర్శకుడు రాఘవ్ ఓంకార్ డైరెక్ట్ చేసిన ఇండిపెండెంట్ ఫిలిమ్స్ కు చాల అంతర్జాతీయ అవార్డ్స్ వచ్చాయి. ఈ నేపథ్యంలో 'ద 100' సినిమాతో దర్శకుడిగా వెండితెరకు పరిచయం అవుతున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఇక ఈ పోస్టర్ చూస్తుంటే సాగర్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు. ఈ సినిమాపై దర్శకుడు రాఘవ్ ఓంకార్ మాట్లాడుతూ.. ఈ చిత్రంలో సాగర్ విక్రాంత అనే ఐపిఎస్ అధికారి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలిపాడు. ఇక 'ద 100' చిత్రంలో తన పాత్ర కోసం ఆర్కే సాగర్ ఫిట్నెస్ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు ఈ పోస్టర్ చూస్తే అర్థం అవుతుంది. టైటిల్ పోస్టర్ లో పంచింగ్ హ్యాండ్ ని గమనిస్తే.. ఇది ఒక ఇంట్రెస్టింగ్ కాన్సెప్ట్ తో మంచి యాక్షన్ ఎంతటైనర్ గా రాబోతుందని అర్థమవుతుంది. విక్రాంత్ ఐపిఎస్ పాత్రలో ఆర్కే సాగర్ ఇంప్రెస్ చేయనున్నాడు, ఇదొక ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ అలాగే కమర్శియల్ ఎలిమెంట్స్ ఉండబోతున్నాయని, ఇంట్రెస్టింగ్ స్క్రీన్ ప్లే తో ఈ సినిమా ఉంటుందని ఈ చిత్రం నిర్మాతలు తెలిపాడు. ఈ సినిమాకు శ్యామ్ కె నాయుడు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. అర్జున్ రెడ్డి, యానిమల్ ఫేమ్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. షూటింగ్ పూర్తి చేసుకుని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్స్ పనుల్లో బిజీగా ఉన్న ఈ చిత్రం త్వరలోనే విడుదల తేదీని ప్రకటించనుంది.

# చిరంజీవికి చిన్ని కృష్ణ క్షమాపణలు

టాలీవుడ్ ప్రముఖ సినీ రచయిత చిన్నికృష్ణ.. పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవికి క్షమాపణలు చెప్పారు. 'ఇంద్ర'లాంటి బ్లాక్‌బస్టర్ హిట్ ఇచ్చినా తనను చిరంజీవి ఇంటికి పిలిచి భోజనం కూడా పెట్టలేదని అప్పట్లో చిన్నికృష్ణ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అంతే కాకుండా చిరంజీవిని దుర్భాషలాడుతూ మాట్లాడారు. అయితే తాజాగా ఈ వ్యాఖ్యలపై చిరంజీవికి క్షమాపణలు చెబుతూ ఎమోషనల్ వీడియో విడుదల చేశాడు. చిరంజీవికి పద్మవిభూషణ్ వచ్చిందని తెలిసి చాలా సంతోషించా. ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపాను. ఈ భూమ్మీద పుట్టిన అందరూ అనను కానీ కొందరు తప్పులు చేస్తారు. తప్పులు మాట్లాడతారు అన్నది నగ్నసత్యం. నా మీద నమ్మకంతో నన్ను పిలిచి ఇంద్ర సినిమా ఇచ్చిన చిరంజీవిగారిని నాకు బ్యాడ్ టైమ్ నడుస్తున్న సమయంలో పేర్లు చెప్పను కానీ కొందరి ప్రభావం వల్ల అన్నయ్యపై పలు వ్యాఖ్యలు చేశాను. నోటికొచ్చినట్లు మాట్లాడాను. ఇష్యూ జరిగినప్పటి నుంచి ఇప్పటిదాకా చిరంజీవిగారికి ఎదుటపడలేదు. ఆయనకు పద్మ విభూషణ్ వచ్చిందని విష్ చేయడానికి ఇంటికివెళితే ఆయన నన్ను రిసీవ్ చేసుకున్న విధానం, నా భార్యబిడ్డలు, వారి బాగోగులు గురించి అడిగిన తీరు చూసి నాలో నేనే బాధ పడ్డాను. 'ఇలాంటి వ్యక్తినా నా నోటితో తప్పుగా మాట్లాడాను' అని నా తప్పు తెలుసుకుని క్షమించమని అన్నయ్యను అడిగాను. ఎంతో ఆప్యాయంగా మాట్లాడారు. అన్నయ్య మనసారా మాట్లాడటమే కాకుండా 'కలిసి పని చేద్దాం.. మంచి కథ చూడు' అన్నారు. ఈసారి మీతో చేయబోయే సినిమా దేశమంతా గుర్తుంచుకునేలా ఉంటుంది అన్నయ్య. అంత గొప్ప కథ రాస్తాను. అంటూ అన్నయ్యకు తెలిపాను. మళ్లీ జన్మంటూ ఉంటే ఆయనకు సోదరుడిగా పుట్టాలని కోరుకుంటున్నాను అంటూ చిన్నికృష్ణ చెప్పుకొచ్చాడు.



# ట్రాఫిక్ చక్రబంధంలో హైదరాబాద్ విశ్వనగరం

- కొత్త తరహా పద్ధతులను అవలంబించడంలో అధికారులు విఫలం - ట్రాఫిక్ సమస్యలను తీర్చలేక తలలు పట్టుకుంటున్న పోలీసులు
- చిన్నచిన్న సమస్యలు తీర్చలేక ట్రాఫిక్ జామ్ కు కారణాలు - ప్రత్యామ్నాయ రోడ్లను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలం
- మాస్టర్ ప్లాన్ ప్రకారము రోడ్ల విస్తరణ లేక అవస్థలు - షార్ట్ కట్ రూట్ లను అభివృద్ధి పరచడంలో అవగాహన లేమి





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** విశ్వనగరంగా ప్రసిద్ధి చెందిన హైదరాబాద్ మహనగరం రోజు రోజుకు విస్తరించుకుపోతు ఒక ప్రత్యేకతను నిలుపుకుంటుంది. కానీ ఇప్పటికీ అవే రోడ్లు అదే ఇరుకు సందులు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటే అంతేవేగంగా వాహనాల సంఖ్య కూడా పెరిగిపోతోంది. కానీ, దీనికి తగ్గట్టు నగరంలో ప్రధాన రహదారుల విస్తరణ మాత్రం జరగటం లేదు. రోడ్లు విస్తరణ చేస్తామంటు రాజకీయ నాయకులు, అధికారులు చేసిన ప్రకటనలు నీటిమీద రాతలుగానే మిగిలి పోయాయి. దీంతో నగరంలో ట్రాఫిక్ సమస్య జటిలమై అటు పాదచారులు, ఇటు వాహనదారులు సతమతమవుతు రోడ్లపైకి రావటానికి జంకుతున్నారు. రోడ్డు దాటాలంటే పెద్ద సాహసమే చేయాల్సి వస్తుంది. గ్రామల్లో నివశించే ప్రజలు అనేక అవసరాల రీత్యా నగరంలోకి వలసలు వచ్చి ఆవాసాలు ఏర్పాటు చేసుకొని స్థిరపడి పోతున్నారు. దీంతో ఇప్పటికే నగర శివారు ప్రాంతాలు విస్తరించుకుపోతున్నాయి. మరోపక్క ఇప్పటికే నగరంలో పలు కార్పొరేట్ సంస్థలు తమ కార్యకలాపాలను విస్తరించుకోవడంతో అనేక సంస్థలు వెలిశాయి. దీంతో ప్రతి నిత్యం నగరంలో లక్షలాది వాహనాలు రోడ్ల మీద పరుగులు తీస్తున్నాయి. వేలసంఖ్యలో ఆటోలు, స్కూల్ బస్సులు, ద్విచక్ర వాహనాలు, ట్రాన్స్‌పోర్టు వాహనాలు తిరుగుతున్నాయి. నగరం ఎటు చూసినను కిలోమీటర్ల మేర పెరిగిపోవడంతో వాహణాల రద్దీతో గమ్యస్థానాలను చేరుకోరడానికి గంటల సమయం పడుతోంది.

### వాహణాల జోరు..

నగరవాసులు సైకిల్ నుంచి మోటారు సైకిల్, మోటారు సైకిల్ నుంచి కారు ఇలా ప్రతి మనిషి వేగాన్ని పెంచుకొని అభివృద్ధి వైపు దూసుకుపోతున్నాడు. నేడు ద్విచక్ర వాహనం లేని ఇల్లు లేదంటే అతి శయోక్తి లేదు ఒక్కో ఇంట్లో రెండు, మూడు ద్విచక్ర వాహనాలు కూడా ఉన్నాయి. ఇక కార్ల సంఖ్య తక్కువేమీ కాదు. వీటికి తోడుగా ఆటోల జోరు అంతా ఇంతా కాదు. నగర వాసులతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి నగరానికి ప్రతి రోజు వేల సంఖ్యలో నగరానికి వస్తుంటారు. ప్రభుత్వ కార్యాలయాలకు సంబందించిన పనుల కోసం, కాలేజీల్లో చదువుకునే విద్యార్థులు వారి తల్లిదండ్రులు, వ్యాపార పనులపై వచ్చేవారి వాహణాలతో నగర రోడ్లపై రద్దీ ఏర్పడడంతో సమయానుకూలంగా గమ్యస్థానాలకు చేరుకోవడం గగనమై పోయింది

### ఇరుకు రోడ్లతో ఇక్కట్లు..

నగరంలోని ప్రధాన మార్గాలన్ని ట్రాఫిక్ చక్రబందంలో కూరుకు పోవడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుచున్నారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన పాలకులు నగరాన్న ఇస్తాంబుల్ చేస్తామని హామీలిచ్చి కేవలం తమ ఆస్తులు ఉన్న ప్రాంతాలకే అన్ని హంగులు కల్పంచినప్పటికి నగర మంతా అభివృద్ధి చెందినట్లు కాదని ప్రజలు విమర్శిస్తున్నారు. అభివృద్ధి మంత్రం జపిస్తునే పాత నగరం, కొత్త నగరమని తేడా చూపే నాయకుల వల్ల పాత నగరానికి వనకూరిన మేలేదో ఆత్మ విమర్శ చేసుకోవాలని ప్రజలు విమర్శిస్తున్నారు. అవసరాల నిమిత్తం బయటికి వచ్చేవారు తమ వాహణాలపై వచ్చి షాపింగ్ చేసుకొని తిరిగి ఇంటికి వెళ్ళాలంటే గంటల కొద్దీ సమయం పడుతుందని ప్రజలు వాపోతున్నారు. విజయవాడ వైపు నుండి వచ్చే వాహణాలు, ఇటు శ్రీశైలం, అచ్చంపేట, కల్వకుర్తి, నాగార్జున సాగర్, వైపు నుండి వచ్చే వాహణాలు నల్గొండ క్రాస్ రోడ్డు వద్ద కలవడం తో వాహణ చోధకులకు చుక్కలు కనిపిస్తున్నాయి. నల్గొండ క్రాస్ రోడ్డు నుండి చాదర్ ఘాట్ బ్రిడ్జ్ దాటడానికి 30 నిమిషాల నుండి గంట సమయం పడుతుందంటే ప్రజల అవస్థలు అర్థంచేసుకోవచ్చు. దీనికంతటికి కారణం వాహణాల సంఖ్య పెరిగినప్పటికి రోడ్డు వెడల్పు చేసే కార్యక్రమం చేపట్టకపోవడమే. ముందు పెద్ద వాహానాలు పోతుంటే కనీసం ద్విచక్ర వాహనం కూడా దానిని దాటుకొని పోవాలంటే సాధ్యం అయ్యే పరిస్థితి లేదు.

### పార్కింగ్ సమస్య..

పెరిగుతున్న వాహనాలతో వాహనదారులకు పార్కింగ్ ఒక పెద్ద సమస్యగా మారింది. ఏది కొనుగోలు చేయాలన్నా వాహనాలను ఎక్కడ పార్కింగ్ చేయాలో అర్థంకాక వాహనదారులు సతమతమవుతున్నారు. నగరంలో అధికారికంగా ఎక్కడా పార్కింగ్ ప్రదేశాలు లేవు. దీంతో వాహనదారులు నానా అవస్థలు పడుతు రోడ్డు పక్కన చిన్న గల్లీల్లో పార్కింగ్ చేస్తుండగా దీనికి ట్రాఫిక్ పోలీసుల వేధింపులు అంతా ఇంతా కాదు. రోడ్డు మీద పార్కింగ్ చేసిన వాహనాలను ట్రాఫిక్ పోలీసులు హైడ్రాలిక్ ద్వారా లారీలో ఎక్కించుకొని తీసుకుపోతున్నారు. షాపింగ్ చేసుకొని వాహనం పెట్టిన చోటుకు వచ్చి చూస్తే అక్కడ వాహనం ఉండదు. తీరా అక్కడ షాపుల వాళ్ళను విచారిస్తే ట్రాఫిక్ పోలీసులు తీసుకుపోయారన్న సమాధానం వస్తుంది. దీంతో వెంట తీసుకొచ్చిన కుటుంబ సభ్యులను వదిలేసి ట్రాఫిక్ పోలీసుల చుట్టు తిరగాల్సిన పరిస్థితి. వేల మంది ప్రజలు ఇప్పటి వరకు పడిన, పడుతున్న ట్రాఫిక్ అవస్థలు ఇంతా ఇంతా కాదు. ట్రాఫిక్ పోలీసులు మాత్రం పార్కింగ్‌కు స్థలాలను చూపించకపోగా అడ్డాం దిడ్డంగా పోటోలు తీస్తు వాహనదారులను దోచుకుంటున్నారు.


### యూటర్న్‌లతో మేలు ఎంత.?

విశ్వనగరంగా విస్తరిస్తున్న మహనగరంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్యలు పెరిగి పోతున్నాయి. గత ప్రభుత్వం తీసుకున్న అవివేక నిర్ణయాలతో ట్రాఫిక్ సమస్యలే కాక ప్రమాధాల సంఖ్య కూడా పెరిగింది. నగరం అత్యంత పటిష్టంగా ఉన్న సిగ్నల్ వ్యవస్థను నీరుగార్చి యూటర్న్ ల వ్యవస్థను అమలు చేయడంతో ట్రాఫిక్ సమస్య మరింత జఠిలం కాగా యూటర్న్ ల వద్ద సరైన పర్యవేక్ష లేక ప్రమాధాలు పెరిగి పోతున్నాయి. దీనికి తోడు వాహణచోధకులు ట్రాఫిక్ నిబందనలను పాటించక పోవడంతో నగరంలో రోడ్డు ప్రమాధాలు పెరుగుటకు ముఖ్య కారణమని విమర్శలోస్తున్నాయి రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవస్థలను దృష్టిలో పెట్టుకొని పాత నగరం కొత్త నగరం అని కాకుండా అవసరమైన ప్రాంతాలలో రోడ్లు వెడల్పు చేసి ట్రాఫిక్ సమస్యలను పరిష్కరిస్తు ప్రదాన రహదారులపై ఉన్న యూటర్న్ వ్యవస్థపై పునరాలోచించి సిగ్నల్ వ్యవస్థను పునరుద్దరించి రోడ్డు ప్రమాధాలను అరికట్టి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుచున్నారు.

# ఉచిత క్రియ యోగ

- అందరూ ఆహ్వానితులే

- జ్ఞానానందగిరి మహారాజ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఫిబ్రవరి 4వ తేదీ ఉచిత క్రియాయోగ సికింద్రాబాద్ లోని బోయగూడా గుజరాతి స్కూల్ లో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు జ్ఞానానంద మహారాజ్ గురూజీ తెలిపారు. మధ్యాహ్నం భోజన సౌకర్యాలు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంప్రదించవలసిన నెంబర్ 9951576619

# ధరణితో భూములు కోల్పోతే తిరిగి అప్పగిస్తాం

- ఇంద్రవెల్లి సభలో డిప్యూటీ సీఎం భట్టి

**ఆదిలాబాద్, (ప్రశ్న న్యూస్):** ధరణి మూలంగా భూములు కోల్పోయిన గోండు గిరిజనులకు తిరిగి ఆ భూములను అప్పగిస్తామని ఇంద్రవెల్లి సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పోరాట యోధులు అమరుల, తాడిత పీడితుల ఆలోచనలను ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని ఇటీవల రెండు కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కళాకారులకు అందించే నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను అందిస్తామని ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తామని ఇంద్రవెల్లి అమరుల స్థూపంగా ప్రమాణం చేశాం.. సభల్లో స్పష్టం చేశామన్నారు.అధికారంలోకి రాగానే ఇదే అమరుల స్తూపం సాక్షిగా నాగోబా దేవాలయం సాక్షిగా అభివృద్ధి పనులు ప్రారంభించామని తెలిపారు. నేటి ఇంద్రవల్లి సభ సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు అని అన్నారు. కోరి తెచ్చుకున్న తెలంగాణ కొద్దిమంది చేతుల్లో బందీ కాగా.. తాము అధికారంలోకి వస్తే మీ కష్టాలు తీరుస్తాం అని ఇదే ఆదిలాబాద్ జిల్లాలో ప్రకటించామన్నారు. మీ అందరి ఆశీస్సులతో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందన్నారు. ఇచ్చిన మాట మరవకుండా వంశస్తుల నాగోబా దేవాలయం అభివృద్ధి కార్యక్రమాలతో ఈ రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామన్నారు.అమరుల స్తూపం సాక్షిగా ఇచ్చిన మాట మేరకు రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పని చేస్తామన్నారు భట్టి విక్రమార్క. గోండుల జీవితాల్లో మార్పు రావాలని తన జీవితాన్ని అంకితం చేసిన గద్దర్ తాను పాదయాత్ర మొదలుపెట్టిన రోజు అమరుల స్తూపం వద్ద గద్దర్ ప్రమాణం చేయించారని గుర్తు చేసుకున్నారు. గోండుల జీవితాల్లో మార్పు కోసం తాను పీపుల్స్ మార్చ్ పేరిట పాదయాత్రను ఇంద్రవెల్లి నుంచే ప్రారంభించిన సంఘటనను భట్టి విక్రమార్క గుర్తు చేసుకున్నారు. ఐటీడీఏల పునరుద్ధరణ సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు ఆర్థిక సాయం పెంచడం, త్రివేణి సంగమం అభివృద్ధి చిహ్మన్ ప్రాజెక్టును పూర్తి చేయాలని నేడు కోరారు. ఈ పనులన్నీటిని పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని.. ఇదే అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు.

# మాల్దీవులకు మరో దెబ్బ

**న్యూఢిల్లీ, (ప్రశ్న న్యూస్):** మాల్దీవులు, ఇండియా మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది. కొత్తగా ఎన్నికైన ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జూ భారతదేశానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తూ, ప్రో చైనా వైఖరని కనబరుస్తున్నాడు. నిజానికి ఎన్నికైనా ఏ అధ్యక్షుడైనా మొదటగా భారతదేశంలో పర్యటిస్తారు. అయితే, ముయిజ్జూ మాత్రం చైనా పర్యటనకు వెళ్లాడు. భారత ప్రధాని మోడీ లక్షద్వీప్ సందర్శించడంతో ఒక్కసారిగా అక్కడి మంత్రులు ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో వివాదం మరింత పెద్దదైంది. ముగ్గురు మంత్రులను ప్రభుత్వం నుంచి సస్పెండ్ చేసినప్పటికీ.. భారత్ ప్రజలు "బాయ్‌కాట్ మాల్దీవ్స్" అంటూ ఆ దేశాన్ని బహిష్కరించారు. గతంలో మాల్దీవులను సందర్శించే టూరిస్టుల్లో మొదటిస్థానంలో ఉండే భారత్, ఇప్పుడు 5వ స్థానానికి పడిపోయింది. దీంతో మాల్దీవులు పీకల్లోతు కష్టాల్లో ఉంది.ఇదిలా ఉంటే మాల్దీవ్స్‌కి ఇండియా మరో షాక్ ఇచ్చింది. గురువారం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి మాల్దీవులకు 22 శాతం సాయాన్ని తగ్గించాలని భారత్ ప్రతిపాదించింది. మాల్దీవుల అభివృద్ధికి రూ.600 కోట్లను మాత్రమే కేటాయించారు. 2023-24లో మాల్దీవులకు సహాయంగా రూ.770.90 కోట్లు అందించారు. వాస్తవానికి, 2023 బడ్జెట్‌లో మాల్దీవుల కోసం ప్రభుత్వం మొదట రూ.400 కోట్లు కేటాయించింది. తర్వాత దానిని రూ.770.90 కోట్లకు సవరించింది. భారత్ ఆ దేశానికి రక్షణ, విద్య, ఆరోగ్య సంరక్షణ, మౌళిక సదుపాయాల వంటి రంగాల్లో సాయం చేస్తోంది. ఒక్క మాల్దీవులకు కాదు, భారత్ విదేశాలకు అందిస్తున్న సాయాన్ని ఈ సారి తగ్గించింది. భారతదేశం 2024-25 కోసం విదేశీ దేశాలకు సహాయంగా రూ. 4883.56 కోట్లు కేటాయించింది, ఇది 2023-24లో బడ్జెట్ చేసిన 5426.78 కోట్ల నుండి తగ్గింది. భూటాన్, నేపాల్ దేశాలకు గ్రాంట్లను పెంచింది. భూటాన్‌కు అభివృద్ధి సహాయం కోసం రూ.2068.56 కోట్లు కేటాయించగా, నేపాల్‌కు రూ.700 కోట్లు కేటాయించారు. కేటాయింపులు తగ్గించబడిన ఇతర దేశాలలో ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ మరియు లాటిన్ అమెరికా దేశాలు ఉన్నాయి. మరోవైపు శ్రీలంక, ఆఫ్రికా దేశాలు, మారిషస్, సీషెల్స్‌లకు బడ్జెట్ కేటాయింపులు పెరిగాయి.

# కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్‌లో అవినీతి తిమింగళాలు



- ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి
- లంచం కొడితే చాలు అక్రమ షెడ్ల పై ఈగ వాలనివ్వరు
- చైన్‌మెన్ నుండి జెడ్ సీ స్థాయి వరకు తమ తమ వాటాల్లో ఒప్పందాలు
- అక్రమ షెడ్‌లు, అక్రమ నిర్మాణాలపై పత్రికల్లో కథనాలు వచ్చినా అధికారుల్లో చలనం శూన్యం
- జీహెచ్ఎంసీ కమిషనర్ రైనా స్పందించేనా.?
- కాప్రా సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు
- అక్రమ షెడ్లతో ప్రజల ప్రాణాలకు ముప్పు స్పందించని ప్రజాప్రతినిధులు


ప్రజాప్రశ్న

భారీ అక్రమ ఫంక్షన్ హాల్ షెడ్..
కమిషనర్ సాబ్ చర్యలేవి.?




ప్రజాప్రశ్న

ప్రజాప్రతినిధుల కనుసన్నల్లో
సికే గార్డెన్ అక్రమ భారీ షెడ్ నిర్మాణం

**నాచారం(ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్‌లో అధికారుల అవినీతి రోజురోజుకు పేట్రేగిపోతుంది. ఇంతింతై వటుడింతై అన్నట్లుగా చైన్‌మెన్ స్థాయి నుండి జోనల్ కమిషనర్ వరకు అక్రమ నిర్మాణాల విషయంలో ఎవరి వాటా వారిదే అన్న చందంగా సిండికేట్‌గా పనిచేస్తున్నారని సర్కిల్ ప్రజలు వాపోతున్నారు. భారీగా అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్‌లు కనబడితే చాలు కిందిస్థాయి సిబ్బందితో అధికారులు చర్చలు జరిపించి లక్షల్లో లంచాలు నొక్కుతూ ఏమీ ఎరుగనట్లు నటించడం ఇక్కడి అధికారులకు అలవాటుగా మారిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కంచె చేను మేసిన చందంగా జీహెచ్ఎంసీలో జరిగే అవినీతిని అరికట్టాల్సిన జోనల్ కమిషనర్ అధికారిణే ఇంత జరుగుతున్న సంబంధిత డీసీ, ఏసీపీ, సెక్షన్ ఆఫీసర్‌లపై చర్యలు తీసుకోకపోవడానికి గల కారణమేంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల నాచారం డివిజన్‌లో సీకే గార్డెన్స్ పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండా ఓ భారీ అక్రమ షెడ్ నిర్మాణం జరుగుతుంటే టౌన్‌ప్లానింగ్ డీసీ ముకుంద్‌రెడ్డి, జోనల్ కమిషనర్ పంకజలు అడ్డుకోకుండా, కూల్చకుండా ఎందుకు వదిలి పెట్టారని, షెడ్ నిర్మాణదారులు భారీగా అధికారులకు ముడుపులు అందజేయడం వల్లనే అటువైపు కన్నెత్తి చూడటం లేదని దీంతో నవ్విపోదురుగాక నాకేమి సిగ్గు అన్నట్లు అధికారుల వ్యవహారం కొనసాగుతుందన్నారు స్థానికులు.

కాంగ్రెస్ నాయకులు సుధాకర్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ అక్రమ షెడ్ విషయంలో పత్రికా కథనాలు వచ్చినా జోనల్ కమిషనర్ స్పందించకపోవడం సిగ్గుచేటని తీవ్రంగా మండిపడ్డారు. ఒక భారీ ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం ఆయా శాఖల నుండి తీసుకోవాల్సిన కనీస అనుమతులు కూడా తీసుకోకుండా నిర్మాణదారులు కేవలం లంచాలతో టౌన్‌ప్లానింగ్ అధికారులను కట్టిపడేయడం దురదృష్టకరమన్నారు.
ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ అక్రమ నిర్మాణాలను, షెడ్‌ల ను ప్రోత్సహిస్తూ ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నారని సుధాకర్ తీవ్రంగా ఖండించారు. ఎల్బీన గర్ జోనల్ కమిషనర్, కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు లంచాలు తీసుకొని అవినీతి అక్రమాలు చేయడమే తమ డ్యూటీగా మలుచుకున్నారని అందుకోసమే సీకే గార్డెన్ అక్రమ షెడ్డు నిర్మాణాన్ని కూల్చివేయకుండా మీనవేషాలు వేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైన జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ కాప్రా సర్కిల్‌పై దృష్టి సారించి అక్రమ నిర్మాణాలను, అక్రమ షెడ్‌ల నిర్మాణాల పట్ల డబ్బు ప్రేమ చూపుతున్న అవినీతి టౌన్‌ప్లానింగ్ అధికారుల భరతం పట్టాలని సుధాకర్‌తో పాటు స్థానిక ప్రజలు కోరుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588